TIMES OF VARTHA (15-04-24)f_times of varha main (13-2).qxd 4/15/2024 6:34 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 15 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 277 | పేజీలు 08 | వెల : 6/-


## దేశవ్యాప్తంగా

# 3 కోట్ల ఇండ్ల నిర్మాణం

### 14 అంశాలతో ఎన్నికల బరిలోకి

### 70 ఏళ్ల పైబడిన వారికి ఉచిత వైద్యం

### పిఎం కిసాన్ పథకం కొనసాగింపు

### సంకల్ప పాత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

**మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలు**

- మరో ఐదేళ్లు ఉచిత రేషన్ పంపిణీ
- దేశవ్యాప్తంగా 3 కోట్ల ఇళ్ల నిర్మాణం
- 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత వైద్యం
- పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్
- పీఎం కిసాన్ పథకం కొనసాగింపు
- సోలార్ ద్వారా ఉచిత విద్యుత్
- ముద్ర రుణాల పరిమితి రూ. 20 లక్షలకు పెంపు
- ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి ట్రాన్స్ జెండర్లు
- యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ).
- వన్ నేషన్ వన్ ఎలక్షన్
- వేగంగా 5జీ నెట్‌వర్క్ విస్తరణ




**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో బీజేపీ మేనిఫెస్టోను ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్ రిలీజ్ చేశారు. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది బృందం మేనిఫెస్టోను రూపొందించింది. 14 అంశాలతో మేనిఫెస్టోను రూపొందించారు.

మేనిఫెస్టో విడుదల సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఉత్తమ మేనిఫెస్టో తయారు చేసిన రాజ్‌నాథ్ సింగ్‌కు అభినందనలు. నేడు ఎంతో మంచి రోజు. పలు రాష్ట్రాల్లో పండుగలు జరుపుకుంటున్నారు. గత పదేళ్లలో దేశాభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకు న్నాం. యువత, పేద, మహిళ వర్గాలపై ఎంతో ఫోకస్ చేశాం. పెద్ద సంఖ్యలో ఉద్యోగ కల్పన చేపట్టాం. బీజేపీ సంకల్ప పత్రం యువత ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది అని వ్యాఖ్యలు చేశారు. "మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత వైద్యం అందిస్తాం. పేదల జీవితాలు మార్చడమే మోదీ ఇచ్చే గ్యారెంటీ. ఇచ్చిన ప్రతీ హామీని బీజేపీ నెరవేరుస్తుంది. ముద్ర రుణాల పరిమితి రూ. 20 లక్షలకు పెంపు. ముద్ర పథకం ద్వారా కోట్ల మందికి ఉపాధి దక్కింది. మహిళలను లక్షాధి కారులుగా చేయడమే మా లక్ష్యం. వ్యవసాయంలో టెక్నాలజీని ప్రోత్సహిస్తు న్నాం" అని ప్రధాని వివరించారు. పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధి మా లక్ష్యం. పేదలకు ఇంటింటికి పైప్ ద్వారా గ్యాస్ కనెక్షన్ ఇస్తాం. సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా విద్యుత్తు సరఫరా, ఇంటి పైకప్పు నుంచి సౌర విద్యుత్ ఉత్పత్తితో ఆదాయం అందుతుంది. మూడు కోట్ల మంది మహిళలను లక్షాధి కారులను చేస్తాం. ఐదేళ్లపాటు 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తాము. చిల్లర వర్తకులకు గ్యారెంటీ లేకుండా 50 వేల రూపాయల రుణాలు. ముద్ర పథకం కింద 20 లక్షల రూపాయల రుణం పెంపు. 10 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ పథకం కొనసాగింపు. మూడు కోట్ల మంది మహిళలకు ఉచితంగా ఇల్లు నిర్మిస్తాం. తమిళ భాషకు విశ్వ వ్యాప్తి కల్పిస్తాము అని హామీ ఇచ్చారు. సంకల్ప్ పత్ర్‌లో 2025వ ఏడాదిని జన్ జాతీయ గౌవర్ సంవత్సరంగా బీజేపీ పేర్కొంది.

## దేశ కళ్యాణం, దేశ హితం కోసమే బిజెపి మేనిఫెస్టో

### రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్ :** వికసిత్ భారత్ పేరుతో బిజెపి సంకల్ప్ పత్రం ఆదివారం విడుదల చేశామని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోసం దేశ ప్రజల ముందు మేనిఫెస్టోను పెట్టామని, దేశ కళ్యాణం, దేశ హితం కోసం తాము మేనిఫెస్టో ప్రవేశ పెట్టామన్నారు. పేదలు, మహిళలు, యువత, రైతులకు సంబంధించిన ప్రధాన అంశాలను మేనిఫెస్టోలో పెట్టా మని, ముఖ్యంగా ఈ నాలుగు అంశాలపైనా రాబోయే ఐదేళ్లు పని చేస్తామన్నారు. రాబోయే ఐదేళ్ల పాటు ఉచిత రేషన్ బియ్యం ఇస్తామని సంకల్ప పత్రంలో పెట్టామని, ఆయుష్మాన్ భారత్‌ను పొడగించాం.. ఇది పెద్ద నిర్ణయమన్నారు. తక్కువ ధరకు మెడిసిన్స్ అందించే స్కీమ్‌ను తీసుకువస్తా మని, గత పదేళ్లుగా నాలుగు కోట్ల ఇళ్లు కట్టాం.. రాబోయే ఐదేళ్లల్లో మూడు కోట్ల ఇల్లు కట్టాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా హైదరా బాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి మ్యానిఫెస్టో ప్రతులను కిషన్ రెడ్డి మీడియా ముందు ప్రదర్శించారు. అంతేకాకుండా.. 'ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం లాంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలను మరింతగా అభివృద్ధి చేయనున్నాం.. మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా సాధికారత కల్పి స్తాం.. అన్ని రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు జరుగుతున్నాయి. వాటిని పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం.. పోస్ట్ ఆఫీస్‌లను సోషల్ సెక్యూరిటీ కేంద్రాలుగా మారుస్తాం.. రాబోయే రోజుల్లో పోస్ట్ ఆఫీస్లు స్మాల్ బ్యాంక్స్ లాగా చేస్తాం.. బ్లూ రెవల్యూషన్ కింద ప్రపంచ దేశాలకు ఫిష్ ప్రోడకట్స్ ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటాం..


### అమ్మో... భువనగిరి సాంఘిక సంక్షేమ

# గురుకుల హా... స్టల్

### టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన

### సోషల్ వెల్ఫేర్ విజిలెన్స్ రీజినల్ కోఆర్డినేటర్ అధికారిణి విచారణ

10లో.



# కెసిఆర్‌తో రాజయ్య భేటీ..

### కీలక బాధ్యతలు..



### రాజయ్యకు కీలక బాధ్యతలు అప్పగించిన కెసిఆర్

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ ఎంఎల్ఎ తాటికొండ రాజయ్యకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం తాటికొండ రాజయ్య పార్టీ కీలక నేతలతో కలిసి కెసిఆర్‌తో సమావేశం అయ్యారు. రాజయ్యకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బాధ్యతలు కెసిఆర్ అప్పగించారు. నియోజకవర్గ బాధ్యతలు మొత్తం పార్టీ నేతలతో సమన్వయం చేసుకుని, వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలిపించుకోవాలని పార్టీ అధినేత కెసిఆర్ రాజయ్యకు చెప్పారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలో ఇరవై ఏండ్ల కిందటి చరిత్ర పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి బీజేపీ ఓడిపోతుందనీ, ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. 2004లో షైనింగ్ ఇండియా మ్యానిఫెస్టోతో పోటీకి దిగిన బీజేపీ ఇప్పుడు (2024) వికసిత్ భారత్ పేరుతో అదే పాత ప్రయోగం చేస్తోందన్నారు. అప్పుడు వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బీజేపీ పాలనను సోనియాగాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పునరావృతమవు తుందన్నారు. అప్పటిలాగే వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బీజేపీని తిరస్కరించి, రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడే తమ కష్టాలు తీరుతాయం టూ, అంబేద్కర్ కలలు నిజమవుతాయంటూ.. దేశ ప్రజలు ఎంతో ఆశగా చూస్తున్నారని తెలిపారు. ఈసారి బీజేపీ ప్రకటించిన మ్యాని ఫెస్టోలోని హామీలన్ని చెల్లని బ్యాంకు చెక్కులా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

## తెలంగాణలో పెరగనున్న ఉష్ణోగ్రతలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్:** రాష్ట్రంలో సోమవారం నుంచి మళ్లీ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అక్కడక్కడ క్రమేన రెండు నుంచి మూడు డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలిపింది. రాగల రెండు రోజులపాటు రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడనున్నట్టు తెలిపింది. కొరిమన్ దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం కేరళ ,అంతర్గత కర్ణాటక మీదుగా కొంకన్ గోవా వరకూ సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగిన ద్రోణి తెలంగాణ రాష్ట్రానికి దూరంగా కదిలిపోయిందని తెలిపింది.తెలంగాణలో క్రిందిస్థాయి గాలులు దక్షిణ ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నట్టు తెలిపింది. ఆదివారం రాష్ట్రంలోని పలు చోట్ల ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్ మండలం అర్లిలో 5.5 మిల్లీమీటర్లు, తాంసిలో 4.3, కామారెడ్డి జిల్లా తాడ్వాయ్‌లో 3.3 మి.మి వర్షం కురిసింది. కాగా రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రత గరిష్టంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేటలో 42.7 డిగ్రీలు నమోదైంది. మహబూబాబాద్,మంచిర్యాల, కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి ప్రాంతాలలో 42.5డిగ్రీలు నమోదైంది. మరికొన్ని ప్రాంతాల్లో కూడా 42డిగ్రీల పైగానే నమోదయ్యాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-04-2024
2

## అంబేద్కర్ త్యాగం మరువలేనిది

**డా.అంబేద్కర్133వ జయంతి వేడుకల్లో**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల బాటసారి అంటరాని తనని తరిమి కొట్టిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజాంబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహకార దర్శి రఘురాం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి, మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిన బిజెపి ప్రభుత్వానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటుతో ఈ ఎన్నికలలో ఓటును ఈ దేశ ప్రజలు ఆయుధంగా మార్చి బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాల్సిన అవసరం వుందని అయనా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు టోకు, నవీన్, వంశీ పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళులర్పించిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బిజెపి ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా నగరంలో పులాంగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ధన్పాల్ మాట్లాడుతు.., స్వేచ్ఛ, సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, నిరంతరం ఎన్నో సంఘర్షణాలు ఎదుర్కొంటూ తన జీవితాన్నే పణంగా పెట్టి బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయులు డా. బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించిన భారత రాజ్యాంగ పితామహుడు బిఆర్ అంబేద్కర్ అని, ఒకప్పుడు రాజు అనేవాడు రాణి గర్భంలో నుంచి పుడితే, పాలించే నాయకుడు ప్రజల్లో నుంచి పుట్టుకురావాలని కుల, మత, జాతి లింగ వివక్షత లేకుండా అందరికి ఓటు హక్కు కల్పించిన మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే ఒక శక్తి, అయన ఒక కులానికో, వర్గానికో చెందిన నాయకుడు కాదని, ప్రపంచ దేశాలకు నాయకులు అని,

భారతదేశ ప్రజలందరు గర్వించదగ్గ వ్యక్తి అని, నేడు అమెరికా వంటి దేశాలు కూడా అయన పుట్టినరోజు ఉత్సవాలను ఘనంగా జరుపుకుం టున్నారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ఏ ఉద్దేశంతో అయితే మనందరికీ ఓటు హక్కు అనే బ్రహ్మాస్త్రాన్ని రాజ్యాంగం ద్వారా ప్రసాదించారో ఆ ఆయుధన్ని ప్రజలందరు ఓటును సక్రమంగా వినియోగించుకొని, అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షాలను నెరవేర్చే ప్రభుత్వాన్ని, రామరాజ్య స్థాపనకు ఓటుతో భాగస్వాములు కావాలన్నారు. అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకొని బలహీన వర్గాల ఓట్లు కోళ్లగొట్టాలని కాంగ్రెస్ దాని తోక పార్టీలు ఎదురు చూస్తున్నాయన్నారు. అంబేద్కర్ ఎన్నికల్లో పోటీచేస్తే ఆ మహనీయున్ని కుతంత్రాలతో ఓడగొట్టింది ఈ కాంగ్రెస్ పార్టీ అని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అని మోసం చేసింది ఈ బిఆర్ఎస్ పార్టీ అని, కాబట్టి మేధావులు, ప్రజలందరు అందరు ఆలోచన చేయాలని, అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలను అనుగుణంగా ఈ సమాజంలో అసమానతలు లేకుండా అందరిని సమానంగా చూస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. భారత రాష్ట్రపతిగా ఒక దళితుడు రామ్ నాథ్ కోవిద్ ను అందలం ఎక్కించిన పార్టీ బిజెపి అని, గిరిజన మహిళా ద్రౌపతి ముర్మును రాష్ట్రపతి చేసిన ఘనత కూడా బిజెపిదే అని, కేంద్ర మంత్రి వర్గంలో కూడా దళితులకు సమూచిత న్యాయం చేసిన పార్టీ బిజెపి అని, అంతే కాదు బలహీన సామజిక వర్గం నుంచి చాయ్ అమ్ముకునే వ్యక్తి నరేంద్రమోదీని ప్రధానమంత్రి చేసిన ఘనత బిజెపిది అని అన్నారు. అంబేద్కర్ ఏవిదంగా అయితే కలలు కన్నారో వారి కల సాకారం కోసం వారి ఆశయాలను ఆచరణలో పెడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ బాటలో బిజెపి పార్టీ నడుస్తుందని అన్నారు. కాబట్టి ఓట్ల కోసం సీట్ల కోసం అంబేద్కర్ ముసుగులో వచ్చే వారికీ ఆ మహనీయుడు కల్పించిన ఓటుతోనే బుద్ధి చెప్పాలని తెలియజేసారు. అనంతరం ధన్పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నగరంలో పలు చోట్ల జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలి

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టర్

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు అందరికీ హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు.పుర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి శశికళ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, దళిత, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.జానకంపేట్ గ్రామంలో దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎడపల్లి మండలకేంద్రంతో పాటు సాటాపూర్ గేట్ వద్ద మండల దళిత బహుజన సంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు దళిత బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ.... అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన వ్యక్తి అని ఆయన చూపిన మార్గంలో నేటి యువతరం నడవాలని అలాగే ఆయన ఆశయాలను మనం నిలబెట్టాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. రాజ్యాంగాన్ని దేశంలో కొన్ని శక్తులు మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, ఒకవేళ రాజ్యాంగ మార్పు జరిగితే దళితులకంటే బీసీ సామాజిక వర్గానికే ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్పు చేసే వారికి ప్రతిఒక్కరు బుద్ధిచెప్పాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఎస్సి ఎస్టీ హక్కుల రక్షణ కమిటీ ఉపాధ్యక్షుడు ఈశ్వర్, దళిత సేవా సంఘం అధ్యక్షుడు సూర్యకాంత్, మోహన్, మాదస్తు సుదర్శన్, రాజేశ్వర్, యంబలింగం, విజయ్ గౌడ్, రాధకిషన్ గౌడ్, కిషోర్, నరేందర్,సంజీవ్, మంద సంజీవ్, బుడ్డపోశెట్టి, నిరడి రవికుమార్, భారీ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, దళిత సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## డా.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కమీషనరేట్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు డి.సి.పి (అడ్మిన్ ) బి. కోటేశ్వర రావు, అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) డి. శంకర్ నాయక్, ఎ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి, ఐ.పి.యస్ హాజరై డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని, దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలోని అంటరాని తనము, అసమానతలు రూపుమాపుటకు ఎంతో తొడ్పడిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువరానివని, ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజా స్వామ్య విలువలను పెంపొందించి, దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ అందించిన ఫలాలలో నేడు అనగారిన వర్గాలు రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతు సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందెందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగము ఆధారంగానే ప్రస్తుతం దేశంలో చట్టాలు సమర్ధవంతముగా అమలు అవుతున్నాయని, ప్రతిఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. అగ్ర వర్ణల దాడులకు గురైన బాదితులకు సత్వరన్యాయం అందించుటకు పోలీస్ శాఖ నిరంతరం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు ఎ.సి.పి కె. నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ వెంకట్ (అడ్మిన్), శ్రీనివాస్ (వెల్ఫేర్), ఐ.టి కోర్ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది,హోమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు


## కంకణ బద్ధులం కావాలి

**అభయ హస్తం కాలనీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచశీల జెండా ఆవిష్కరణ**

**భారత రాజ్యాంగ పరిరక్షనే అంబేద్కర్ కు అర్పించే ఘనమైన నివాళి**

**ఇండ్ల సాధన కమిటీ నాయకులు మల్యాల గోవర్ధన్, ద్యారంగుల కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే యోచనలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించేందుకు కంకణ బద్దులం కావాలని, ప్రపంచం హర్షించదగ్గ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో జయంతి సూచికగా పంచశీల జెండాను మల్యాల గోవర్ధన్, జై భీమ్ జెండా ను ధ్యారంగుల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇల్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన ఆలోచన విధానం నేటికీ అనుసరణీయమైనది, రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా సంపద మొత్తం ప్రజల చేతిలో ఉండాలని ఆకాంక్షించారు. కానీ దానికి విరుద్ధంగా నేడు సంపద మొత్తం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమై ఉందని అన్నారు. సంపద వికేంద్రీకరణ జరిగినప్పుడే అంబేద్కర్ కలలు నిజం అవుతాయని అన్నారు. కానీ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర జరుగుతుందని, భారత రాజ్యాంగ పరిరక్షణకు మనం కంకణ భద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు జేర్రిపోతుల శ్రీధర్, గంగాధర్, స్వప్న, లావణ్య, రామ్ చందర్, నిర్మల బాయి, మంజుల, శాంతాబాయి, కల్పన సంతోష్, రాహుల్, మునావర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపాడు చౌరస్తా అంబేద్కర్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల బాటసారి133 జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పోచంపాడు చౌరస్తా లోని విగ్రహానికిపూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నెహ్రు నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలు ధనరాజ్ శ్రీనివాస్ అంకుల్ విజయ్ కుమార్ గ్రామాల మాజీ సర్పంచులు పోచంపాడు సర్పంచ్ రమేష్ సావేల్ లింగన్న బుస్సాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సుమో రాజేశ్వర్ పోగుల శ్రీనివాస్ బాల్కొండ మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్క రాజేశ్వర్ ముత్యం రెడ్డి జాన్ బాబు వహీద్ మెడికల్ నర్సి కాంగ్రెస్ యువ నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని జిల్లా కోర్టు ఆవరణంలోని అసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి ప్రజలు ఎలాంటి వివక్ష గురికాకుండా ఉండాలని, గొప్ప దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహిళా సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు భారతరత్న అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అత్యంత పేద కుటుంబంలో 14 ఏప్రిల్ 1891 జన్మించి చిన్నతనం నుంచి కుల వివక్షను ఎదురుకున్నారని, వాటి అన్నిటిని అధిగమించి విదేశాల్లో డాక్టరేట్ పట్టాను సాధించి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా పేరు సాధించారని, మొదట న్యాయవాదిగా, అధ్యాపకునిగా, ఆర్థికవేత్తగా పనిచేసే భారత రాజ్యాంగం నిర్మాతగా స్వతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని కొనియాడారు. ప్రజలందరూ ఆత్మగౌరవంతో జీవించాలని, అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని, సమాజంలో కుల వివక్షణం, ఆర్థిక అసమానతలు ఉండకూడదని పోరాడిన ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తూ వారి బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పిండం రాజు, కోశాధికారి అందల దీపక్, న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్, బండారి కృష్ణానంద్, బాస రాజేశ్వర్, శంకర్, మాణిక్ రాజు, శివాజీ బోస్లే, వినయ్ కుమార్, పులి జైపాల్, ప్రేమ్ శాంతి కుమార్, అరటి నారాయణ, సంతోష్ నాగ్, మహమ్మద్ ఖాసిం, రంజిత్ సుతారే, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి

**ముత్యాల సునీల్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సోంపేట గ్రామంలో భారీ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బాల్కొండ మాజీ ఎంపీపీ జక్క రాజేశ్వర్ గ్రామ ఎంపీటీసీ బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు తదుపరి పంచశీల జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రపంచంలో ఈరోజుఎక్కడ చూసినా పండుగ వాతావరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు నడవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బి.సుకన్య, మాజీ గ్రామ సర్పంచ్ గోలి ప్రకాష్, మాజీ సర్పంచ్ పులి గంగాధర్ , మాజీ ఎంపిటిసి బాబు ఉప సర్పంచ్ రమేష్ సుభాష్ జక్కయ్య గ్రామ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు యువత పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని కులమతాలకు అతీతంగా జరుపుకోవడం సంతోషకరం

### మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ 133 వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అంబెద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో భాగం గా మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ విజి గంగాధర్ గౌడ్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, వివిధ సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. భారత దేశంలోని ప్రజలందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కుల మతాలకతీతంగా ఒక పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ కొందరి వాడు మాత్రమే కాదు అంబేద్కర్ అందరివాడని ఉద్భోధించారు. అంబెద్కర్ రాజ్యాంగాన్ని సమాజంలోని పీడిత ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రచించాడని ఆయన గుర్తు చేశారు. సమాజంలో ప్రజల మధ్య ఉన్న ఆర్థిక అసమానతల వల్ల బడుగు బలహీన వర్గాలు ప్రజలకు రాబోయే కాలంలో కలిగే ఇబ్బందులను ఆ రోజే ఊహించి వారి బాగుకోసం, అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో హక్కులను కల్పించాడన్నారు. విద్యతోనే వికాసం వస్తుంది, వికాసంతోనే ప్రగతి వస్తుంది, ప్రగతి తోనే సమానత్వం వస్తుంది అన్న ఆయన ఆలోచనతో 1022 గురుకులాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్నాం అన్నారు. వీటి నుంచి బయటకు వచ్చిన లక్షల మంది భవిష్యత్తు తెలంగాణ పౌరులు ఈరోజు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్నార న్నారు. వీరందరూ జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు



విప్లవం అనే మాటను కేసీఆర్ చెప్పారు అని అన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం అది కేసీఆర్ కే సాధ్యమైందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అందరి మనిషి అని, ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడని ఆయన కొనిఆడారు. బడుగు బలహీన వర్గాల కోసం, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా అవన్నీ కూడా అంబేద్కర్ ఆలో చన నుంచి వచ్చినవే అన్నారు. కొలంబియా యూనివర్సిటీలో ఆయనకు ఇచ్చిన ఘనమైన నివాళి మనమందరం గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ఆధునిక భారతదేశ జాతిపిత అనే మాట చెప్పిందన్నారు. సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్పూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలంతా కలిసి అంబేద్కర్ ఆలోచనల కోసం, ఆయన ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆస్తులు, కష్టాలు, సంతోషాలు వస్తాయి పోతాయి కానీ సంపాదించిన జ్ఞానం ఎన్నటికీ పోదని గుర్తు చేశారు. కావున మన పిల్లలు బాగా చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవహించే ఉత్తేజం కామ్రేడ్ జార్జ్ రెడ్డి



### జార్జి రెడ్డి 52వ వర్ధంతిలో పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రవహించే ఉత్తేజం కామ్రేడ్ జార్జ్ రెడ్డి అని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. జార్జి రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో జార్జ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జ్ రెడ్డి విద్యార్థుల సమస్యలపై, దోపిడీకి వ్యతిరేకంగా ఓయూ కేంద్రంగా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి పునాదులు వేశాడని. సమ సమాజ స్థాపన కోసం, శాస్త్రీయ విద్యా విధానం రావాలని కోరుకున్నాడని, జార్జ్ మరణించి 52 సంవత్సరాలైనా ఆయన ఆశయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయన్నారు. వాటిని ముందుకు తీసుకుపోవడానికి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం చివరకు కంట వరకు కృషి చేస్తుందన్నారు. మతోన్మాద నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నగర నాయకులు వంశీ, అనీల్, మల్లు, మారుతి, నితిన్, నందేవ్, అనీల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అసువులు బాసిన సిబ్బందికి ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని అగ్ని మాపకశాఖ కార్యాలయంలో విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక దళ సిబ్బందికి ఘనంగా నివాళులు అర్పించారు. ఏప్రిల్ 14న అగ్నిమాపక శాఖ సిబ్బంది సంతాప దినంగా జరుపుకున్నారు. 1944 సంవత్సరంలో ముంబయిలో విక్టోరియా డాక్ యార్డ్ లో ఒక నౌక అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో ఉన్న 66 మంది అసువులు బాసిన సందర్బంగా అగ్నిమాపక దళ సిబ్బంది ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుండి 20వరకు దేశ వ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అగ్నిమాపక శాఖ అధికారి గంగాదాస్ తెలిపారు. ఈ సందర్బంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. భీంరావు బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి



పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది బి. శ్రీనివాస్, నర్సయ్య, వారిస్ అహ్మద్, అబ్దుల్ రషీద్, సాయిలు రాజశేఖర్, మోసిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు..

టైమ్స్ ఆఫ్ వార్త –ఎడపల్లి

ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో ఆదివారం గ్రామప్రజలు గ్రామదేవతలకు అత్యంత నియమనిష్ఠలతో బోనాలు సమర్పించిన తమ మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామస్థులు డప్పు వాయిద్యాలతో గ్రామ దేవతల గుడిల వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు.గ్రామ పొలిమేరల్లో గల గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ... గ్రామంలో గ్రామస్థులు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రతీ ఏటా తమ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని ప్రతీ ఇంటి నుండి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకిరాల మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త – మెండోరా



ఏప్రిల్ (14) మెండోరా మండలం చాకిరియాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎడ్ల లింగు దేవన్న ఆయనతోపాటు మరో 20 మంది ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మరియు ముత్యం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది చేరిన వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రజలందరికీ స్వచ్ఛమైన పరిపాలన అందించే విధంగా గ్రామాలలో కృషి చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మురళి మధు రాము రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

### టీచర్లను సన్మానించినా పూర్వపు విద్యార్థులు..

టైమ్స్ ఆఫ్ వార్త –ఎడపల్లి





1983 నుండి 1993 వరకు ఎడపల్లి ఎంపీపీఎస్, జడ్పీ పాఠశాలల్లో చదివిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.గురువులు చూపిన సన్మార్గం వల్లే తాము ఉన్నత స్థాయికి ఎదగడం సాధ్యమైందని 1983 నుండి 93వరకు 1నుండి 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.31 సంవత్సరాల అనంతరం తమ బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థులు మళ్ళీ కలుసుకోవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా పోయాయని పలువురు వ్యాఖ్యానించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ సాయిలు, పూర్వపు విద్యార్థులకు విద్యానందించిన ఉపాధ్యాయులు ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు. ఈ మేరకు తమకు ప్రాథమిక దశలో విద్యను అందించిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. తమ గత అనుభవాలను నెమరు వేసుకొంటూ ఆనందాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా పలువురు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ... తమకు విద్యనందించిన ఉపాధ్యా యులను,తోటి మిత్రులను 31సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు తమకు చక్కని బోధనతో పాటూ వారు చూపిన మార్గము లో నడవడంతో ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్థిరపడినట్లు వారు పేర్కొన్నారు.గతంలో సౌకర్యాల లేమితో కూడా తాము విద్యానభ్యసించడంలో కృషి చేయడంతో తామందరం జీవితంలో స్థిరపడినట్లు వారు పేర్కొన్నారు. తమ బ్యాచ్ లో కొందరు ఉన్నత విద్యలో మంచి ప్రతిభ కనబరచి ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం స్థిరపడినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంగల్ప హోడ్, అంబం గ్రామాల మాజీ సర్పంచ్ లు హన్మాండ్లు, గంగప్రసాద్, శంకర్, వై రాజేందర్ రెడ్డి, ఆంజగౌడ్, బొబ్బిలి శంకర్, విఠల్, విశ్వనాథ్, గంగా ప్రసాద్,హన్మాండ్లు,వసంత్ రావ్, పి. లక్ష్మయ్య, అబ్బరెడ్డి,ఆకుల కవిత,సుజాత,సునీత, పావని, లతశ్రీ ,అనిత, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తా లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు రమణ స్వామి, డిచ్ పల్లి మండలం అధ్యక్షుడు కొట్టాల రామ కృష్ణ, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షుడు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ నారపోగు మృతికి మంత్రి పొంగులేటి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

క్యాన్సర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన చింతకాని మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి కొనియాడారు. ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కీర్తించారు. డా. భీంరావుబాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా లతో కలిసి ఆదివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడని, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో అడుగులు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లం, సంజీవ్,దాము,ప్రమోద్ ,వినోద్,మయూర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాల ధారణ స్వామిపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

హనుమాన్ మాల దారన స్వామిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అఖిల భారత శ్రీహనుమాన్ దీక్ష బోధన్ డివిజన్ కన్వీనర్ శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 12న హనుమాన్ మాలదారణ స్వామి నరేష్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆదేశానుసారం ఆదివారం కోటగిరి మండల కేంద్రంలో హనుమాన్ స్వాములందరు ఏకకంఠంతో ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ కో కన్వీనర్ పత్తి సురేష్ స్వామి, కోటగిరి, పోతంగల్ గురు స్వాములు వెంకాగౌడ్ స్వామి, సాయిలు స్వామి, చిరంజీవి స్వామి, స్వాములు పాల్గొన్నారు



## డా.బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం



బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మదు సుదన్ అద్వర్యంలో డా.బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిశ్రీ.నామ నాగేశ్వర్ రావ,,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-04-24)f_times of varha main (13-2).qxd 4/15/2024 6:35 AM Page 4



# రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుని పై ఉంది

**మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు దేశ ప్రజలందరికీ సమాన న్యాయం సమాన హక్కులు లభించాలని, ఎవరు కూడా ఎక్కువ తక్కువ కాకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని భావనతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో అధ్యాయనాలు చేసి దేశ ప్రజలందరికీ రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న కొందరు పాలకులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా అంబేద్కర్ కొందరి వాడే అని తెలియజేసే విధంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిని ఎదిరించాల్సిన బాధ్యత భారత దేశ ప్రతి ఒక్క పౌరుని పై ఉందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఎన్నికల విధి విధానాలను మార్చివేసి ప్రతిపక్షాలపై కుట్రతో అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రాజ్యాంగం నిర్వీర్యం కాకుండా ఎన్నికల విధి విధానాలను కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ ముందుండి పోరాడాలని తెలిపారు.

**కేవలం అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం వల్లనే గుర్తింపు.. జీవన్ రెడ్డి**

నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలతో గుర్తింపు పొందింది, ప్రపంచ దేశాలు అన్నింటితో పోలిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తింపు పొందిన దేశంగా భారతదేశం ఉంది అంటే అది కేవలం అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం వల్లనే అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు మహిళలు అందరూ సామాజిక స్ఫూర్తితో జీవనం సాగిస్తున్నారు అంటే అది కేవలం అంబేద్కర్ వల్లనే అని, నవభారత నిర్మాణం తెలంగాణలో గాని, భారతదేశంలో గాని జరిగింది అంటే అది కేవలం రాజ్యాంగం వల్లనే అని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు కారణం ప్రజాస్వామ్యమని సామాజిక స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న పాలకులు రాజ్యాంగాన్ని నీరుగార్చే విధంగా రాజ్యాంగాన్ని మార్చే విధంగా ఎన్నికల వేళ మాట్లాడుతున్నారని, అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని చెప్తున్నారని కానీ రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనను ప్రతి ఒక్క భారతదేశ పౌరుడు అడ్డుకుంటారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశంలో కులగణన చేపట్టి జనాభాకు అనుగుణంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని, బిజెపి ప్రభుత్వం కేవలం బడా వ్యాపారుల కోసం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని, కానీ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా కులగనన చేపట్టి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ఢిల్లీ భక్తవత్సలం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపి, జిల్లా బీసీ అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్, యాదగిరి, గంగారెడ్డి, గాజుల సుజాత, మఠం రేవతి, ఆకుల సుజాత, విజయలక్ష్మి, ఉష, తంబాకు చంద్రకళ, క్రైసర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్

**ఎంపిపిఓ కిన్నెర యాకయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్ అని చిన్నగూడూరు ఎంపిఓ కిన్నెర యాకయ్య అన్నారు. చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపిఓ కిన్నెర యాకయ్య, కార్యాలయం సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఘన నివాళులు

**మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. ఎవరో వస్తారని,ఏదో చేస్తారని వారి మీద ఆధారపడొద్దు**

**చల్మెడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం**

**పాలతో అభిషేకం చేసిన యూత్ సభ్యులు**

**హాజరైన దళిత సంఘాల నాయకులు**

**పూలమాలలు వేసి ఘనంగా నివాళులు**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి





మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వా జయంతిని పురస్కరించుకొని యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్మెడ అంబేద్కర్ గ్రామ యువసేన నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అన్న గారిన వర్గాల ప్రజల కోసం ప్రత్యేక కృషి చేసినప్పటికీ ఈ దేశ ప్రజలందరి కోసం స్వేచ్ఛ, సమానత్వం, కోసం పనిచేసిన సమాత సంపన్నుడైన ఆయన అయిన పని చేసిన ముఖ్యమైన విషయాలుకుల నిర్మూలన,ఆర్థిక సమానత,మానవ హక్కులు, బలహీన వర్గాల సాధికారత, ప్రతిపాదికగానే,మన దేశానికి రాజ్యాంగ నిర్మాణాన్ని గావించిన మహాగనుడు. అంబేద్కర్ ఆశయాలే కాదు, ఆయనను కూడా కిచపరిచే విధంగా రాజ్యాంగం రాయలేదని 228 మందిలో అతనొక్కడని ప్రేలాపిస్తున్న ఘటనలను చాలా చూస్తున్నాము. ఎంతమంది కమిటీలో ఉన్న ప్రధాన పాత్ర వహించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారే, రాజ్యాంగ నైపుణ్యాన్ని రచించిన పైలెట్ అని మనం అనవచ్చు, అంబేద్కర్ కంటే ఎక్కువ శ్రద్ధ బుద్ధి ఎవరు తీసుకోలేదు రాజ్యాంగం పైన అని ఆనాటి నెహ్రూ గారే చెప్పారు. ప్రపంచంలోనే పేరుగాంచిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వచ్చాక లౌకిక స్వతంత్ర దేశమైంది. స్వేచ్ఛ సమానత్వం లభించడానికి రాజ్యాంగమే కారణమైంది. ముఖ్యంగా భారత ప్రజలమైన మనకు మనమే ఏర్పాటు చేసుకున్న స్వేచ్ఛ గ్రంథంగా రాజ్యాంగం నిర్మితమైంది.మహిళలను బానిసలుగా చూసిన విధానం నుంచి వారికి సమానతను ఆస్తి హక్కును ఆర్థిక హక్కును అందించింది మన రాజ్యాంగమే, మత స్వేచ్ఛను కలిగించి అంటరానితనాన్ని రూపుమాపింది రాజ్యాంగం రాసిన డాక్టర్ అంబేద్కర్ వాళ్ళనే సాధ్యమైంది. అన్నిటికంటే ముఖ్యంగా భారతీయ వాస్తవిక జీవన విలువలైన,భిన్నత్వంలో ఏకత్వం,ఇచ్చింది భారత రాజ్యాంగమే. అని మాట్లాడుతూ ఇప్పటినుంచైనా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని యువత పట్టు బిగించి అన్ని రంగాలలో అటు రాజకీయాలలో ఇటు ఉద్యోగాలలో ఆర్థిక వ్యవస్థలో ముందంజలో ఉండడానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను గౌరవించి వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు

# ధన్పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా దళిత్ కళ్యాణ్ సమితి ఆధ్వర్యంలో పదవ డివిజన్ వాసులకు మంచినీటి సౌకర్యాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన ట్రస్ట్ ద్వారా కాలాని వాసులకు మంచినీటి కోసం కొద్ది రోజుల క్రింద వేసిన మంచి నీటి బోర్ ను ప్రారంభించారు. అంబేద్కర్ పుట్టిన రోజున తన ట్రస్ట్ ద్వారా మంచినీటి బోర్ ప్రజలకు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. వేసవిలో మంచినీటి కొరత ఉందని చెప్పగానే స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులందరు ప్రతేక ధన్యవాదాలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ బీజేపీ నాయకులు పుట్ట వీరేందర్, శివాజీ, సాయిగౌడ్, రాజు గొనె, నాగరాజు, దళిత కళ్యాణ్ కమిటీ అధ్యక్షుడు దయానంద్, భీమ్ రావు, దయానంద్ సోకులే, బాబురావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దిక్కులేని అనాధలకు దహన సంస్కారాలు..

**రెండు అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన ఇందూరు యువత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజసేవ కార్యక్రమాల్లో భాగంగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏ అడ్రస్ లేని, ఎటువంటి బలగం లేని అనాధలు కొందరు, అనారోగ్యంతో కృంగి కృశించి తనువుచాలించే అనాధలు మరికొందరు, అయినవాళ్ళను వద్దనుకున్నారో బంధాలను తెంచ్చేసుకున్నారో తెలియదు కానీ ఎటునుంచి వస్తారో ఎలా వస్తారో ఏమో పాపం... ఆరోగ్యం సహకరించక తనువు చాలిస్తున్నారు ఈ అనాధలు. అలాంటి అనాధ శవాలకి ఆత్మ బంధువులా అన్ని వారై అంతిమ సంస్కారాలు నిర్వహిస్తుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ బృందం. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఇద్దరు యాచకులు మృతి చెందగా వారికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో నవిపేట్ ఎస్.ఐ యాదగిరి రెండు అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరారు. దీంతో స్పందించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, ఆయన బృందం ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి మద్ది గంగాధర్,కార్యదర్శి కాసుల సాయితేజ, జయదేవ్, రాజు నవిపేట్ పోలిస్ సిబ్బంది గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఎస్పీ.బాలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో133వా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ గారు సూచించిన మార్గం బోధించు, సమీకరించు,పోరాడు, అనే నినాదంతో మన భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి మహనీయుడు దేశానికి గాని జాతికి గాని సంఖ్యా బలం ఒకటి ఉంటే సరిపోదు, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే జాతి బాగుపడుతుందని ఇప్పుడున్న యువకులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయనను స్ఫూర్తి దాతగా తీసుకొని నడుం బిగించి ముందు సాగాలని ఎస్పీ బాలస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలోభారత రాజ్యాంగ నిర్మాతఅంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నాగులవంచ గ్రామంలో బి.ఆర్ అంబేద్కర్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతిని ఘనంగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురిజాల జక్రయ్య, పడిశాల మంగయ్య, గంధం జగ జీవన్ రావు, అన్నెపోగు తిరపతిరావు, నారపోగు అర్జన్ రావు, గంట మణిరాజు, ఆలస్యం బాబు తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అంకితభావానికి నిదర్శనం మధుకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నిగర్వి సౌమ్యుడు మృధుస్వభావి ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం కలిగిన మధుకర్ రెడ్డి అందరికీ మాదిరికరమని రాష్ట్ర టి.పి.టి.ఎఫ్ ప్రధానకార్యదర్శి పి.నాగిరెడ్డి అన్నారు.నాగులవంచ కాంప్లెక్స్ పరిదిలో జరిగిన మధుకర్ రెడ్డి సన్మాన మహోత్సవంలో నాగిరెడ్డి మాట్లాడుతూ మధుకర్ రెడ్డి ఉద్యోగంలో చేరిన మొదలు ఉద్యోగ విరమణ పొందేవరకు వృత్తి పట్ల అంకితభావంతో పాఠశాలను, విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. ఇంకా నాగిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం నాగులవంచ పాఠశాల ప్రధానోపాధ్యా యులు కనపర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో టి.పి.టి.ఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మనోహర్ రాజు,రంగారెడ్డి,విజయ్ ,జలీల్ పాషా, గోవిందరెడ్డి,పి.జి.ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,రహీముద్దీన్ మండల విద్యాశాఖ అధికారి శ్యాంసన్ పాల్గొన్నారు. సమావేశ అనంతరం కాంప్లెక్స్ పరిదిలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధానోపాధ్యా యులు టి.సహదేవ్,కె.పుల్లయ్య,వి.కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, మల్లిఖార్జున్, చెన్నకేశవరెడ్డి,సుచేత , బయ్యారం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## అకస్మిక తనిఖీలు చేసిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త- మెదక్ జిల్లా ప్రతినిధి



రైతులు అహర్నిశలు కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిలా నిలిచేలా కొనుగోలు కేంద్రం అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచవరం ప్యాక్స్ కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని గ్రేడ్ ఏ రకానికి రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183. మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు కొనుగోలు కేంద్రం లో బుక్స్ నిర్వహణ, తేమ శాతం చూడటం , గన్నిస్ బ్యాగులు, ధాన్యం కేంద్రాల్లో ఉండాలిసిన వసతుల పైన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలను ఇచ్చారు అలాగే ధాన్యం తెచ్చే రైతులు పాటిం చాలిసిన అంశాల పైన అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు కనీస మద్దతు ధరకే కొనుగోలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసి, రవాణాలో ఇబ్బందులు కలుగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతులకు భరోసా కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు కొనుగోలు కేంద్రాల సమస్యల సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకొని చర్యలు చేపడుతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి తేమశాతం చూసిన తర్వాత రవాణా సౌకర్యం ద్వారా మిల్లర్లకు పంపిన పుడు అటువంటి ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వ నిబందనలు పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. తేమ శాతం కరెక్ట్ గా ఉన్న ధాన్యానికి తరగు తీసేయకుండా కొనాలని, రైతులు పండించిన దాన్యం విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం విషయంలో మిల్లర్ల విషయంలో, రవాణా పరమైన విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రైతులను వెన్ను తట్టి ప్రోత్సహిస్తు వారు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కోసం అనేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని, మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి కరుణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ గడ్డ అంటేనే గులాబీ అడ్డ... ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

## 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తా.. నిరుద్యోగ యువతలకుమేలు చేస్తా.



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ఆదివారం తూప్రాన్ లో జరిగిన మనోహరాబాద్ మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ గడ్డ అంటేనే గులాబీ అడ్డ అని, మెదక్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, పి వెంకట్రామిరెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడా అధికారిగా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా ఇక్కడ పని చేశాన న్నారు. నాటి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో 50 ఏండ్లు ముందుకు పోయిందన్నారు. మాయ మాటలు రావని, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు. నాకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు. రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు. యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.మహిళలకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలుస్తామని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.

# వి.వి.సికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల

## వివిసి ట్రస్టు ద్వారా వైకుంఠధామానికి వాహనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



వి.వి.సి సంస్థల అధినేత వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతి సందర్భంగా ఘాటు దగ్గర వారి చిత్రపటానికి కుమారుడు వంకాయలపాటి రాజా తో కలసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, టెక్స్టైల్, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వివిసి ట్రస్టు ద్వారా వైకుంఠధామానికి వాహనాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరావు,ఆళ్ల అంజిరెడ్డి, మిక్కిలినేనీ నరేంద్ర , నాదెండ్ల దీపక్ చౌదరి, పాలకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మణరావు , బోడ శ్రావణ్లతో పాటు కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నారపోగుకు సిపిఎం నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల సిపిఎం పార్టీ మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు అనారోగ్య కారణము వలన చనిపోయారు కామ్రేడ్ నారపోగు వెంకటేశ్వర్లకు సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున విప్లవ జోహార్లు అర్పించి నివాళులర్పించారు. సామినేని రామారావు, సీనియర్ నాయకులు సిపిఎం పార్టీ మండల సెక్రెటరీ మేడిపల్లి గోపాల్ రావు తోటకూరి వెంకన్న నర్సయ్య, మునుకుట్ల సుబ్బారావు ,ఆలస్యం రవి నివాళులర్పించారు .

# దళితులకు రిజర్వేషన్లు ఇచ్చిన మహనీయుడు అంబేద్కర్

## ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



దళితులకు రిజర్వేషన్లు ఇచ్చి, దారి చూపిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలో ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి మైదానం సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉ త్సవాలకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్ లతో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు బుద్ధుడి చిత్రపటానికి పూలమాల సమర్పించగా, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మొదటిసారి పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. దేశంలో కులవివక్షణ ఉండేదని, దానిని రూపుమాపి, దళితులను, పేదలను అంబేద్కర్ ఆదుకున్నారని కొనియా డారు. ప్రపంచంలో ఎక్కువ విగ్రహాలు అంబేద్కర్ వేనని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాకా వెంకటస్వామి అనేక అంబేద్కర్ కాంస్య విగ్రహాలు అందజేశారని, ఇప్పటికీ తాను సైతం 110 అంబేద్కర్ విగ్రహాలు ఇచ్చానన్నారు. అంబేద్కర్ విగ్రహాలు పంపిణీ చేయడం వరంగా భావిస్తున్నానని తెలిపారు. కుల వ్యవస్థను దూరం చేయడమే అంబేద్కర్ ఆశయమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, అందరం కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు విగ్రహం అందిస్తానని, అదేవిధంగా అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తానని తెలిపారు. దళితులు విభేదాలు పక్కన పెట్టి, ఐక్యంగా ఉండాలని, అందరికీ అండగా ఉంటానన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అన్ని కుల, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పాత వీరాస్వామి, జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, ఉత్సవ కమిటీ సభ్యులు గజ్జెల చందర్, మొయ్య రాంబాబు, కనకం రవీందర్, నెరువట్ల శ్రీనివాస్, సకినాల శంకర్, ఉప్పులేటి నరేష్, శనిగారపు కుమార్, వాసాల సంపత్, దాసరి రాజనర్సు, ఎండి సలా మొద్దిన్, నెరువట్ల దేవయ్య, కొండిళ్ల శ్రీనివాస్, తుంగపిండి ఉ పేందర్, ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, ఎండి షరీఫ్, మంతెన సుమన్, కనకం రాజు, రామకృష్ణ, నెరువట్ల శశాంక్, ప్రభుత్వ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, కుల, ప్రజా, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఆదర్శ సిల్వర్ జూబ్లీ ఉత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నేటి విద్యార్థులే భావి భారత పౌరులని చింతకాని తహసీల్దార్ రమేష్ పేర్కొన్నారు. నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రారంభిం చారు. ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విజయం వైపు పయనించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సిల్వర్ జూబ్లీ సందర్భంగా గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, బోధనే తర సిబ్బందిని శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమ ంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, వత్సవాయి అన్నపూర్ణ విద్యాలయం ప్రిన్సిపల్ వాసిరెడ్డి నరేంద్ర దేవ్, ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత సైనిక ఉద్యోగి అరుణ్ కుమార్, ఆదర్శ విద్యాలయం వ్యవస్థాపకులు చావా అరుణ్ కుమార్ , బోడేపుడి కిరణ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు ఖమ్మం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, సామినేని బాబురావు, నన్నక అప్పారావు ,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి , మరీదుఆంజనేయులు ,ఉ పాధ్యాయులు బోల్లా రేణుక, రెడ్డిమల్ల వినీల, గోపీచంద్, సుజిత, త్రివేణి, పార్వతి, సుజాత, ఝాన్సీ, జ్యోతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని పలుచోట్ల భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పాలన అధికారి బిక్షపతి మాట్లాడుతూ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమే కల్పించిన అప్పులే ప్రజలను రక్షిస్తాయని పేర్కొన్నారు. నిజాంపేట మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి వేడుకలను దళిత సంఘ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అన్నారు. ఆయన ఆశ సాధన కోసమే ప్రతి ఒక్కరు యువత పూర్తిగా తీసుకొని ముందు కదలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సూచించినటువంటి మార్గంలో నడవాలని సూచించారు.

# డిప్యూటీ సీఎం భట్టికి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చిన్నమండ గ్రామమాజీ సర్పంచ్ పర్చా రామచంద్ర రావు చిన్నమండవ గ్రామ ప్రజలు సమస్యలు మంచినీటి సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు.

# అనారోగ్యంతో మాజీ ఎంపీపీ నారపోగు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల జడ్పిటిసి సభ్యులు పరచ గాని తిరుపతి కిషోర్, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు మంకెన రమేష, సిపిఐ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకుల తేలుకుంట్ల శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సిపిఐ నాయకులు దూసరి గోపాలరావు తదితరులు సంతాపం తెలియజేసినారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-04-2024


# ప్రపంచమంతటికి ఆదర్శప్రాయుడు బాబా సాహెబ్ అంబేద్కర్

### ఏరియా జీఎం ఏ మనోహర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



భారతదేశానికే కాక ప్రపంచమంతటికి ప్రపంచ మేధావి, భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సింగరేణి ఏరియా జీఎం ఏ మనోహర్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో అధికారులు, ఉద్యోగులు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్క్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ఉద్యోగులతో కలిసి హాజరై, ముందుగా పంచశీల జెండా ఆవిష్కరించి, అనంతరం పూలమాలలతో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి, ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొదటగా అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, పీడిత జనోద్ధరణకై పోరాటం జరిపిన వీరోచిత చరిత్ర ఆయనదని, తాను నమ్మిన దానికి లక్ష్య శుద్ధితో ఆచరించే సాహసోపేతుడైన సత్యవాది అని, తాను తీసుకున్న నిర్ణయాలపై నిలబడగల ధైర్యవంతుడని కొనియాడారు. దేశంలోని పేద, బడుగు బలహీన వర్గాలకు ఆయన దేవుడని తెలిపారు. అనంతరం సింగరేణి ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్, కార్యక్రమ కమిటీ అధ్యక్షుడు, ఏరియా ఎస్ఓటు జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్సీ ఎంప్లాయిస్ లైసెన్ అధికారి ఏరియా డివైపిఎం కే మైత్రేయ బంధు, ఎస్టీ లైసెన్ అధికారి జి బాబు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాసరి సుదర్శన్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దామెర ప్రవీణ్, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి తారాచంద్, కార్యదర్శి ఏ రవి, ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, సింగరేణి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం

### నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదం చేశారని, సుస్థిరమైన భారత రాజ్యాంగాన్ని రచించారని భారత దేశంలో ఆయన జన్మించడం మనందరికీ గర్వకారణమని ఆయన ఆశయాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, గుత్త ప్రేమ్చందర్ రెడ్డి,గుండమల సతీష్,బల్లెం రామస్వామి,మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి,జక్కిడి చంద్రారెడ్డి,చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# జార్జి రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

### పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె జార్జి రెడ్డి ఆశయాలను కొనసాగించాలని పిడియస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవ రాజు అన్నారు ఆదివారం మండల పరిధిలోని మామిళ్ళగూడెంలోని యస్ వి పాఠశాలలో కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విప్లవ రాజు మాట్లాడుతూ విప్లవ విద్యార్థి హిమశికరం సమానత్వ రాజ్య రణ కిరణం కామ్రేడ్ జార్జి రెడ్డి పేదల బాధలు చూసి చలించేవాడని ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ఎంతటి వారితోనైనా పోరాటం చేయడంలో వెనక అడుగు వేయని ధైర్యం ఆయన సొంతం ఇలాంటి జార్జిరెడ్డిని మతోన్మాద కాషాయ మూకలు 25 ఏళ్ల విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి పై 32 మంది గుండాలతో హత్య చేయించారని ఆవేదన వ్యక్తంచేశారు జార్జి రెడ్డి ఆలోచనలు జార్జి రెడ్డి పోరాటాలను చంపలేకపోయారు ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం మతోన్మాదుల అరాచక పాలనకు చమర గీతం పాడాల్సిన అవసరం ఉందని దేశంలో మతోన్మాదాన్ని కూకటి వేళ్ళతో కూలగొట్టడమే జార్జి రెడ్డికి నిజమైన ఘన నివాళి అని చెప్పారు. మండలంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్‌యు రాష్ట్ర నాయకులు వై నరేష్, పుల్లయ్య సాహిత్య సంధ్య , అఖిల్ ,మహేష్, సురేష్, వెంకట్ లు తదితరులు పాల్గొన్నారు

# సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ అభ్యర్థిగా నీళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్ పోటీ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నారాయణపురం ప్రస్తుతం ఉన్న స్థానిక ఎలక్షన్లో నారాయణపురం గ్రామానికి చెందిన నీళ్ల శ్రవణ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నాడు.ఆయన నారాయణపురం గ్రామ ప్రజల అభివృద్ధి కొరకు వాళ్లకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా ఉంటూ అందుబాటులో ఉండి నారాయణపురం అభివృద్ధికి కృషి చేస్తానని సొంత ఖర్చులతో నారాయణపురం అభివృద్ధికి పాటు పడతానని శ్రవణ్ అంటున్నాడు. గ్రామాన్ని అభివృదికి చేసే నాయకునికి ఓటు వెయ్యాలని కోరారు.

# మెదక్ బీఆర్ఎస్ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో గల మెదక్ బిఆర్ఎస్ భవన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, మెదక్ పట్టణ కౌన్సిలర్లు కిషోర్,జయరాజ్, మోహన్,పెరకకిషన్, బాలరాజు ఏనుగుల కాజా తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యువత భారత రాజ్యాంగ రచయిత అయిన అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఆశయాలకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



అంబేద్కర్ ఆశయాల సాధనకు నరేంద్ర మోడీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన పట్టణం తోపాటు మంచిర్యాల, బెల్లంపల్లి లలో నిర్వహించిన జయంతి ఉత్సవాలకు హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసుల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, గత పది సంవత్సరాలుగా నిర్విరామంగా మోడీ చేస్తున్న కృషి ఫలితంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలు సహకారం అవుతున్నాయన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను మోడీ ప్రభుత్వ అమలు పరుస్తుందని, అన్ని రంగాల్లో దళితులకు ఆదివాసులకు, బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ వస్తుందని తెలిపారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో మోడీ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దేశంలో మొదటిసారి ఆదివాసి మహిళలను రాష్ట్రపతి చేసింది మోడీ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నర్సాపూర్ ఎస్సై

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నర్సాపూర్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నరసాపూర్ మండలం అచ్చంపేట గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో నరసపూర్ ఎస్సై పుష్పరాజు పాల్గొ న్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎస్సై మాట్లాడుతూ ఆ మహనీయుడి కుల మతాలకు అతీతంగా జయంతి ఉత్సవాలు జరుపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ బిక్షపతి స్థానికులు పాల్గొన్నారు.

# రామయంపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ 133వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు.మెదక్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఇవాళ అర్పించారు. బాబాసాహెబ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్క నడవాలని భారత రాజ్యాంగ అమలు చేయాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉంది: కీసర సంతోష్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె మత చాందస వాధులతో భారత రాజ్యాంగం ప్రమాదం లో చిక్కుకునే ప్రమాదం ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రం లో పల్లెల పరివర్తన సొసైటీ అధ్యక్షులు లక్ష్మణ్ పల్లెల అధ్యక్షతన జరిగిన డాక్టర్ బి అర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కొంటోందని మనం ఐక్యంగా ఉండి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షణ చేయాలని అందుకు ప్రతి ఒక్కరు మేలుకొని ఉండాలని కోరారు రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరు అందుకోవాలని తెలిపారు. అవకాశం ఏదైనా ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం పరిరక్షణ చేయాల్సిన భాధ్యత మన అందరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లిగల సెల్ నాయకులు మద్ది శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముది రెడ్డి మధు సుధన్ రెడ్డి, పిడియస్‌యు రాష్ట్ర కార్యదర్శి యల్ విప్లవ రాజు, మండల సమైఖ్య అధ్యక్షురాలు డి.రమణ , మాజీ సర్పంచ్ వెంకయ్య, మాజి ఉప సర్పంచ్ డి రాములు, పాల సొసైటీ చైర్మన్ బొడ్డు నర్సయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న , బి యస్ పి మండల అధ్యక్షులు మేకల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి సిపియం గ్రామ కార్యదర్శి డి శ్రీనివాస, బి సి నాయకులు బొల్లం నారాయణ, జాన పద సంఘం నాయకులు ఐతబోయిన వెంకన్న, ఇండ్ల పర్ష రాములు, పల్లెల రాము, రాజు, తరుణ్ పాల్గొనగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మెదక్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో ఈరోజు 133వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని బిజెపి పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ గారు ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అతని ఆశయ సాధనాల కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రామయంపేట పట్టణంలో బిఆర్ఎస్ షాక్

### మైనంపల్లి ఎమ్మెల్యే రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామయంపేట పట్టణ కేంద్రంలో డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పట్టణ కేంద్రంలో పర్యటించారు. బి ఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల వారికి సమన్యం జరుగుతుందని అందువలనే పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు



# శ్రీరామనవమి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



మండల కేంద్రం లోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి పురస్కరించు కొని శ్రీరామ చంద్రుల కళ్యాణం జరిపించబడును.ఇట్టి కార్యక్రమానికి గోడ పోస్టర్లు ఆవిష్కరిం చారు. శ్రీరామనవమి నాడు జరిగే కళ్యాణాన్ని చూసి అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకోవా లని దేవాలయ అధ్యక్షులు వడ్డేపల్లి రాములు కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు వడ్డేపల్లి రాములు,వీరమల్ల ఓంకార్, బాకారం నాగరాజు,ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, సురపెల్లి జోహార్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దాసరి నిర్మల



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు దాసరి నిర్మల ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు ఆయన పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నిర్మల గతంలో ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా కన్వీనర్ గా పనిచేసి, బిజెపిలో చేరారు. బిజెపి మహిళా పట్టణ అధ్యక్షురాలుగా పనిచేసిన ఆమె గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ లో చేరిన ఆమె, నేడు వివేక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో జర్నలిస్ట్ సమ్మయ్య కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో పలు రంగాల్లో రాణిస్తున్న దళితులకు నేషనల్ అంబేద్కర్ సేన ఆధ్వర్యం లో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు, అనేక సామాజిక దళిత ఉద్యమంలో పనిచేసిన పల్లె సమ్మయ్య ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి తుంగపిండి రాజేష్ మాట్లాడుతూ, మరుగున పడిపోతున్న దళిత నాయకులను, విద్యావంతం గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత దళిత సమాజంపై ఉందన్నారు. సమాజంలో చాలామంది దళితులకు సరైన గుర్తింపు, ప్రోత్సాహం లభించక మరుగున పడిపోతున్నారని, అలాంటి వారిని గుర్తించి, ముందు తీసుకు వచ్చి, ప్రోత్సహించడమే అంబేద్కర్ సేన లక్ష్యమని తెలిపారు. దళితుల్లో ఇంకా చాలామంది మేధావులు, కవులు, రచయితలు, జర్నలిస్టులు ఉన్నారని, వారిని సైతం గుర్తించి, గౌరవిస్తామన్నారు. దళిత ఉద్యమ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పాత వీరస్వామి సైతం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వీరాస్వామి అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేస్తూ, సంఘాన్ని తన సంఘంగా భావిస్తూ, సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తూ, సంఘాన్ని ముందుకు తీసుకు పోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వీరిద్దరిని అంబేద్కర్ జయంతి రోజున సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగపిండి రామచందర్, జిల్లా అధ్యక్షులు కొంకటి రవీందర్, నాయకులు తుంగపిండి రామారావు, రమేష్, రవీందర్, గాలిపెల్లి సురేందర్, రవి తిప్పారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూరు మండల కేంద్రంలో డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన రాజ్యాంగ సృష్టికర్త ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్కు నాయక్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు గాడిపల్లి అనిల్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధగాని నాగేష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, నాయకులు గంగరబోయిన శ్రీను, దాసరి శ్రీనివాస్, నిరంజన్, కిరణ్, వెంకన్న, సూరయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి:

ప్రపంచ మేధావి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో మండల జడ్పిటిసి వేల్పుల రవి, ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్, కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు హాజరై, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మండల తహశీల్దార్ కే చంద్రశేఖర్, మండల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు హాజరై, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ అడుగుజాడలలో పౌరులు అందరు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్ వి ప్రవీణ్,సిబ్బంది బెక్కం ప్రసాద్, మామిడిపల్లి తిరుపతి, గోలే అశోకచక్రవర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హాజరై,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటరానితనం పై ఎక్కుపెట్టిన ఆయుధమని, అగ్రకుల దురహంకారం పై గొంతెత్తిన స్వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్,పట్టణ అధ్యక్షుడు నాదిపట రాజు, సభ్యులు ఎండీ జావిద్, చింటూ,



సుజిత్, అన్వేష్, సూర్యలు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పట్టణ మార్కెట్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళుర్పించారు. ఈకార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు దాసరి రామన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కొడం శ్రీనివాస్,గౌరవాధ్యక్షుడు దారా బిక్షపతి పాల్గొనగా, ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గజ్జలి లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, నియోజకవర్గ అధ్యక్షులు పల్లె నర్సింహులు జిల్లా,పట్టణ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని మూడో వార్డ్ అంబేద్కర్ కాలనీలో కాలనీ యువజన సంఘం,నాయకుడు దాసరి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఏరియా పెద్దమనిషి దాసరి ఎల్లారం పంచశీల పతకాన్ని ఆవిష్కరించాగా, ఏరియా వాసులు,పట్టణ ప్రజలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. ఏరియాలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్క్ నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రభారి క్యాతం వెంకటరమణ, నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మల్యాల పార్వతీ, పట్టణ ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ జిల్లా కార్యదర్శి గోల్కొండ తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అదేవిధంగా పట్టణంలోని అన్ని కుల,ప్రజా,స్వచ్ఛంద సంఘాల నాయకులు, కార్యకర్తలు జయంతి వేడుకల్లో పాల్గొని,అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని అన్ని వర్గాల వారు పరిరక్షించుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఘనంగా భీమ్ యాత్ర**

**మహనీయుల విగ్రహాలకు మంగళారతులు పట్టి నివాళులర్పించిన మహిళలు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా భీమ్ యాత్ర నిర్వహించడం జరిగింది. బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవ విగ్రహాల ఊరేగింపు స్థానిక హైదరాబాద్ చౌరస్తా నుండి నల్లగొండ చౌరస్తా , సమద్ చౌరస్తా , జగ్జీవన్ రామ్ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందిరానగర్ లో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక పట్టణ మహిళలు మహనీయుల విగ్రహాలకు మంగళహారతులు బట్టి నీరంజనం పలికారు. అన్ని వర్గాల ప్రజలు జైభీమ్ అంటూ నినాదాలు చేస్తూ యాత్రలో పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలు పరిరక్షించుకునేందుకు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలతో పాటు,మైనార్టీలు కలిసి రావాలని వారు పిలుపుని చ్చారు. ఈనెల 5వ తేది బాబు జగ్జీవన్ రామ్, 11వ తేది మహాత్మా జ్యోతిరావు పూలే,ఆదివారం అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని ప్రతీరోజు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలలో దళిత సంఘాల సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, దొనకొండ రాములు, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ , పడిగల రేణుక ప్రదీప్,బండారు రవివర్ధన్, సురుపంగ శివలింగం, కార్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్, బర్రె నరేష్,దర్గాయి హరి ప్రసాద్, నాగారం శంకర్, కుతాడి సురేష్,వనం రాజు ముత్యాల జలందర్, పల్లెర్ల రాజు, గ్యాస్ చిన్న, బర్రె ప్రమీల , కర్కాల సుదర్శన్,మైలారం వెంకటేష్, ఎర్ర మహేష్, బసాని మహేందర్, బుగ్గ మైసయ్య,





బండారు అశోక్ , వర్ధన్,నల్ల కృష్ణ, ఆనంద్ ,ఇమ్రాన్, కొల్లూరి రాజు, కరీం, కోళ్ల కృష్ణ, గంద మల్ల మనోజ్, వడ్డేపల్లి దాస్, భూషపక మనిషా,ప్రమోద్, దర్గాయి దేవేందర్,లు పాల్గొన్నారు..

## 14 సంవత్సరాల లోపు పిల్లలందరు చదువుకోవాలి

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మౌనిక**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

14 సంవత్సరాల లోపు పిల్లలందరు తప్పకుండా చదువుకోవాలని,వారు పనిలో కాకుండా పాఠశాలలో ఉండాలని,అలాయితేనే అంబేద్కర్ కలలుకన్న భారతదేశం సాక్షాత్కరిస్తుందని,బావి భారత పౌరులైన చిన్న పిల్లలకు భారత రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించబడ్డాయని అందులో చూపించబడిన హక్కులన్ని అందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రారు కార్యాలయ సమీపంలోని ఆశాభవన్ మరియు వేర్పుల సత్యం కాలనీలో గల దైవకృప అనాధ పిల్లల శరణాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్జి పిల్లలకు పండ్లు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అరుణ,కోర్ట్ లైజన్ ఆఫీసర్, సంపత్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ రాంబాబు అనాద శరణాలయాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే యువతకి స్ఫూర్తి దాయకం..

**నవ సమాజ స్నాప్నికుడు అంబేద్కర్**

**భారతరత్నకి ఘన నివాళులు**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామంలో భారతీయ యువసేన ఆధ్వర్యంలో యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ....భారత రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి, మహానేత, నవ సమాజ స్నాప్నికుడు, భారత రాజ్యాంగ న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగంలో యువత అభ్యున్నతికి, భారత పౌరుల ఆశయసాధనకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయన మేదస్సుకు ప్రపంచ దేశాలు సైతం హర్షి ంచి, అతిశయోక్తులయ్యారని, అందుకే వారి వారి దేశాలలో అంబేద్కర్ యూనివర్సిటీలలో విగ్రహాలు నెలకొల్పుకోవడం జరుగుతుందన్నారు. యువత ఆశయసాధనాలను స్ఫూర్తిదా యకంగా తీసుకుని, వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, వంశీ, వేణు, అమరేందర్, బిక్షపతి, రాజు, అనిల్, యాదగిరి, ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-04-2024


" మండుటెండలో ఎంతటి చల్లని పానీయాలు త్రాగినా ఇవ్వని తృప్తి ఈ తాటి ముంజల్లో ఉందంటే నమ్మశక్యం కాదు. అందుకని వీటి పై మక్కువ చెప్పేవారు ఎంతోమంది ఉన్నారు. పట్టణాల్లో తాటి చెట్లు లేకపోవడంతో చుట్టుపక్కల పల్లె ప్రాంతాల నుంచి వచ్చి ఈ సమస్యల్లో తాటి ముంజలను విక్రయించి పట్టణ ప్రజల నుంచి ఆదరణ పొందుతున్నారు. మండే ఎండల్లో తాటి ముంజలు తింటే ఆ మజానే వేరు. వేసవి వచ్చిందంటే తాటి ముంజలు అందరికీ టక్కున గుర్తుకు వస్తాయి. ఇవి వేసవి దాహాన్ని తీర్చుతాయి కాబట్టి అందరికీ గుర్తుకు వస్తాయి. వీటిని ముంజ కాయలు అని, ముంజెలు అని వివిధ రకాలుగా పేర్లతో పిలుస్తూ ఉంటారు. "



- సమ్మర్ సీజన్లో స్పెషల్ ఫుడ్ గా మక్కువ చూపిస్తున్న ప్రియులు...
- ఆరోగ్య ప్రధాతగా ముంజల్లో ఎన్నో ప్రత్యేకతలు..
- చల్లదనం కోసం తాటి ముంజలకు పెరుగుతున్న గిరాకి..

# 'మండుటెండలో తాటి ముంజ మేలు'



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మండుటెండలో ఎంతటి చల్లని పానీయాలు త్రాగినా ఇవ్వని తృప్తి ఈ తాటి ముంజల్లో ఉందంటే నమ్మశక్యం కాదు. అందుకని వీటి పై మక్కువ చెప్పేవారు ఎంతోమంది ఉన్నారు. పట్టణాల్లో తాటి చెట్లు లేకపోవడంతో చుట్టుపక్కల పల్లె ప్రాంతాల నుంచి వచ్చి ఈ సమస్యల్లో తాటి ముంజలను విక్రయించి పట్టణ ప్రజల నుంచి ఆదరణ పొందుతున్నారు. మండే ఎండల్లో తాటి ముంజలు తింటే ఆ మజానే వేరు. వేసవి వచ్చిందంటే తాటి ముంజలు అందరికీ టక్కున గుర్తుకు వస్తాయి. ఇవి వేసవి దాహాన్ని తీర్చుతాయి కాబట్టి అందరికీ గుర్తుకు వస్తాయి. వీటిని ముంజ కాయలు అని, ముంజెలు అని వివిధ రకాలుగా పేర్లతో పిలుస్తూ ఉంటారు. వీటిని పిల్లలు, పెద్దలు, ముసలివారు వయసుతో సంబంధం లేకుండా ఇష్టపడుతూ తింటారు. వేసవిలో లభించే అరుదైన పండు కావటంతో వీటికి గిరాకీ చాలా ఎక్కువగా ఉ ంటుంది. అదేవిధంగా రేటు కూడా కాస్త ఎక్కువగానే పలుకుతుంది. ప్రస్తుతం రూ.100 నుంచి 120 రూపాయల వరకు డజను ముంజలు చొప్పున విక్రయిస్తున్నారు. ఎడపల్లి మండలంలోని మంగళ్ పహాడ్, కుర్నాపల్లి గ్రామాల్లో, మోస్రా మండలంలోని ముత్త కుంట గ్రామ ప్రాంతాల్లో తాటి వనాలు అధికంగా ఉండడంతో ఈ ప్రాంతాల్లో ఈ బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఈ వనాల నుండి జిల్లాలోని ఇతర ప్రాంతాలకు తాటి కాయలు ఎగుమతి అవుతుంటాయి. ఎడపల్లి మండల కేంద్రం శివారులో, జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువు కట్టపై తాటి ముంజల విక్రయదారులు పదుల సంఖ్యలో దర్శనమిస్తుంటారు. బోధన్ - నిజామాబాదు ప్రధాన రహదారి కావడంతో ముంజలు తినేందుకు జనాలు పోటీ పడుతుంటారు. ముంజల ప్రియులు ధరలను ఆలోచించక పోవడంతో అమ్మకం దారులకు ప్రతీ రోజు రూ. 3వేల నుండి రూ. 5వేల వరకు ఆదాయం లభిస్తుందనడంలో అతిషయోక్తి లేదు.అయితే

## తాటిముంజలు పోషకాల బాండాగారం..

కొందరు పోషకాల బాండాగారం అని తాటి ముంజలను పిలుస్తారు. ఈపండు ఏ కల్తీ లేని స్వచ్ఛమైన ప్రకృతి పండుగా భావిస్తారు. దీంతో శరీరానికి ఎంతో చల్లదనాన్ని ఇస్తుంది. ఎలాంటి రసాయనాలు లేని, కల్తీ లేని స్వచ్ఛమైన పండు అనడం వాస్తవ సత్యం. మండుటెండలకు మంచి ఉపసమనం ఈ తాటి ముంజలు. వీటిని ఈ సీజన్లో మిస్ అయితే మళ్లీ ఏడాది వరకు వీటి కోసం వెయిట్ చేయాల్సిందే.



## ఆరోగ్య ప్రయోజనాల ముంజలు..

ముంజలు మన దాహాన్ని తీర్చటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇవి రూపంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచిలో తాజా లేత కొబ్బరిలా ఉంటాయి. పట్టుకుంటే జారిపోయే జెల్లిలా ఉంటాయి. వీటి లోపల భాగంలోని నీరు తీయగా ఉండటంతో ప్రత్యేకంగా దాన్ని ఇష్టపడేవారు మరికొందరు. ఇవి ఎక్కువగా నీటి శాతాన్ని కలిగి ఉండడంతో తద్వారా కడుపు నిండినట్టుగా అనిపించి తొందరగా ఆకలి వేయదు. దీనివలన మన శరీర బరువు కూడా ఈజీగా తగ్గుతుంది అని నిష్ణాతులు తెలుపుతున్నారు.

## ఇందులో లభించే విటమిన్లు... ఆరోగ్య ప్రయోజనాలు...

ఈ తాటి ముంజలలో విటమిన్ ఏ, బి, సి, కె, జింక్, ఐరన్, ఇనుము, క్యాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, న్యూట్రిషన్ అధికంగా ఉంటాయి. శరీరంలోని చక్కెర శాతాన్ని ఇవి సమతుల్యం చేస్తాయి. చికెన్ ఫాక్స్ తో బాధపడేవారు వీటిని తింటే శరీరంలో వేడి తగ్గి శరీరంలో దురద, మంట బాధ కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇవి శరీరంలో టాక్సిన్లను బయటకు తొలగిస్తాయి. వీటిలో తక్కువ మొత్తంలో క్యాలరీలు ఎక్కువ శాతంలో శరీరానికి కావలసిన ప్రోటీన్స్ ఉంటాయి. పోషకాలు, జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. తాటి ముంజలు తినటం వలన తీసుకున్న ఆహారం సక్రమంగా జీర్ణం అయ్యి గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరంగా ఉండే ఉదర సంబంధిత సమస్యలను చాలా వరకు తగ్గిస్తాయం టున్నారు. అంతేకాకుండా మలబద్ధక సమస్యతో బాధపడేవారు తాటి ముంజలను జ్యూస్ లాగా చేసుకుని తీసుకుంటే మంచి ఫలితాలను చూడవచ్చు అని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఎండ వేడిమి, వడదెబ్బ బారిన పడకుండా ఇవి మనల్ని కాపాడతాయి. వేసవిలో వచ్చే తాటి ముంజలని రోజు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా లివర్ సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చునీ తెలుపుతున్నారు. ఇందులో సమృద్ధిగా లభించే పొటాషియం శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పనిచేస్తుందంట. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన వేసవిలో ఇవి శరీరానికి చాలా మంచిదంటున్నారు. ఈ వేసవిలో శరీరానికి జ్యూస్ లు కూల్డ్రింకుల కంటే ముంజలే ఎంతో శ్రేయస్కరం అని అంటున్నారు సైంటిస్టులు.ఇవి శరీరాన్ని డిహైడ్రేషన్కు గురి కాకుండా చూస్తాయనీ, అలాగే శరీరంలోని గ్లూకోస్ స్థాయిని పెంచి శరీరాన్ని కూల్ గా ఉండేలాగా కూడా చూస్తాయి. తాటి ముంజల్లో ఫైబర్ కంటెంట్, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటంతో ఇవి బీపీని అదుపులో ఉంచుతాయి. అంతేకాకుండా కొలెస్ట్రాల్ని తగ్గిస్తాయి, ముంజల్లో ప్రోటీన్స్, మినరల్స్ కూడా ఎక్కువే. ముఖ్యంగా పిల్లలకు, వృద్ధులకు, ముంజలు తినిపించడం ఎంతో ఆరోగ్యకరమని అంటున్నారు వైద్యులు. వీటిలోని పొటాషియం శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించేటందుకు సహాయపడుతుంది. ఇది మన శరీరంలోని క్యాన్సర్ కణాలను నిర్మూలిస్తుంది. తద్వారా మనకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఆరు అరటిపండ్లలోని పొటాషియం ఒక్క దాటి ముంజలో ఉంటుందంటే నమ్మశక్యం కాదు కదా... ఖచ్చితంగా నమ్మాలి ఆరు అరటిపండ్లలోని పొటాషియం ఒక్క తాటి ముంజలోనే ఉంటుంది. సమ్మర్లో ఈజీగా అలసిపోతుండటం సహజం. అలాంటప్పుడు శరీరానికి తక్షణ శక్తి కోసం ముంజలు తినటం చాలా మంచిది. గర్భవతులకు వాంతులు, వికారంగా ఉండటం వంటివి కామన్. అలాంటప్పుడు ముంజలు తినటం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు అని వైద్యులు సలహాలు ఇస్తా ఉంటారు.ఇవి హెల్త్ కి చాలా మంచిదని క్లుప్తంగా చెప్పవచ్చునీ తెలుపు తున్నారు.తాటి ముంజలను కామన్ గా పొట్టు తీసి తింటూ ఉ ంటారు. కాకపోతే ఆ పొట్టులో కూడా ఎన్నో ప్రోటీన్స్ ఉన్నాయని సైంటిస్టులు చెబుతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు పొట్టుతోనే ముంజలు తినటం వలన షుగర్ని కంట్రోల్ లో ఉంచుకోవచ్చుంట. ఇవి శరీరంలోని న్యూట్రిషన్స్ బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి.

## ముఖకాంతికి తాటి గుజ్జు..







తాటి ముంజలను గుజ్జుగా చేసి ముఖానికి అప్లై చేస్తే ముఖం కాంతివంతంగా మెరుస్తుందనీ, ముఖంపై వచ్చే చెమటకాయలను ఈ ఫేస్ ప్యాక్ తో మర్దన చేసుకుంటే నయం చేసుకోవచ్చని డాక్టర్లు తెలుపుతున్నారు. ఎన్నో విధాలుగా ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్న తాటి ముంజల విశిష్టతను ప్రత్యేకతను తెలుసుకున్న జనాలు వాటిపై మక్కువ చూపెడుతున్నారు.

# మాక్లూర్ కేంద్రంలో భారతరాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు







టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో వి విధంగా సంఘాల అధ్యక్షులతో పాటు మాక్లూర్ మండల ఎం డి ఓ శ్రీమతి కాంతి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలు వేసి కొబ్బరి కాయలు కొట్టి, జై భీమ్ అంటూ నివాళు లర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత న్యాయకొవిధులు,రాజనీతీగనులు అంటరాని తనం,వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసిన చేసిన సంఘ సంకర్త,భారత రత్న డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్ అని అన్నారు.సమాజంలో యున్న కుల విపక్షతపై, అంటరాని తనం పై పోరాడిన ధీరో ధత్తుడు,భారత రూప శిల్పి డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్ అని అన్నారు. ఈ సందర్భముగా యంగ్ స్టార్ యూత్ వారు బైక్ ర్యాలీ నిర్వహించి ,మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం అంబెద్కర్ డీజే పాటలతో గ్రామ నడివీధి నుండి శుభాస్, అంబెడ్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యములో ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి, మాక్లూర్ మాజి సర్పంచ్ బి అశోక్ రావు, ఎంపీటీసి. 1 బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు. వెంకటేశ్వర్ రావు. మండల కొ ఆప్షన్ మెంబర్ కోక హైమద్, హలీం, మాజీ విడిసిఅధ్యక్షులు సాయిలు, యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్య దర్శి చిక్కెక పోశెట్టి(రెడ్డి ),నవీన్ , బాద్గుణ సాయిలు, ఎం శ్రీకాంత్,నడిపి సాయిలు, బస్టాండ్ శ్రీకాంత్, సాయి,బి లక్ష్మన్, సూరజ్, భూమేష్, లకే ష్ చంటి, నవీన్, శివప్రసాద్ ( బన్ని), గంగప్రసాద్, సాయి దర్గల అరుణ్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఊరూరా మారుమ్రోగిన అంబేద్కర్ నామస్మరణం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వవిజ్ఞాని, న్యాయ శాస్త్ర నిపుణుడు, ఆర్థికవేత్త, యావత్ జగతికి దిక్సూచి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఆదివారం వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు వేర్వేరుగా జిల్లా వ్యాప్తంగా ఊరూరా మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ మహానగరంలోని కాశిబుగ్గలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిపిఎంలు మునిగాల దయాకర్, సరిత, భవాని లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వివిధ ర్యాలీలు ప్రదర్శనలు నడుమ డీజే పాటలతో అంబేద్కర్ నామస్మరణం ఊరురా పురవీధుల్లో మారుమ్రోగింది. వర్ధన్నపేట ఇల్లంద గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ముఖ్యంగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు పంపిణి చేశారు. నల్లబెల్లిలో ఉద్యోగ సంఘాల నాయకులు గోలి కొమరయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు గోలి కొమురయ్య, అజీజ్ పాషా, తాటికాయల ఆనందం, దళితరత్న అవార్డు గ్రహీత బిర్రు సామెల్ సుధాకర్, వివోఏ బిర్రు దయాకర్, బొందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిలీప్, రాజు, గోపాల్, శ్రీకాంత్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
15-04-2024


## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో అంబేద్కర్ స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ఇరుగు రవికుమార్ హాజరై, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, ఆయన ఆలోచనలు ఇప్పుడున్న యువతకి స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థితికి రావాలంటే విద్యతోనే సాధించవచ్చని యువతకు సూచించారు. దళితులు, యువకులు, ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు అలెటి సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచ్ కొందుటి మాధవి సిద్దయ్య, చిట్టిపోలు సైదయ్య, లాల్ అహ్మద్, నరసింహస్వామి గుడి చైర్మన్ పొదిలి శ్రీను, ఒట్టేపు ఆశీర్వాదం చెన్నకేశవులు, బొడ్డు శీను, కోటేశ్వరరావు, సుధాకర్, డీఎస్పీ మండల అధ్యక్షులు సైదులు, ఉలవపూరి రాజేష్, ఆర్.సైదులు, ముడి రాజశేఖర్, బట్టేపు మధు, గంధం దాసు తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరుకు చావోరేవో

## నేడు సన్‌రైజర్స్‌తోపోరు

**బెంగళూరు:** వరుస ఓటములతో సతమతమవుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే పోరు చావోరేవోగా మారింది. ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు కేవలం ఒకదాంట్లో మాత్రమే విజయం సాధించింది. ఐదు మ్యాచుల్లో ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఇక హైదరాబాద్ ఆడిన ఐదు మ్యాచుల్లో మూడు విజయాలు సాధించిన నాలుగో స్థానంలో కొనసాగుతోంది. కిందటి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై విజయం సాధించడం సన్‌రైజర్స్ ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. బెంగళూరుపై కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ఇక సొంత గడ్డపై జరుగుతున్న పోరులో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ గాడిలో పడాలనే లక్ష్యంతో బెంగళూరు ఉంది. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో పోరు ఆసక్తికరంగా సాగే అవకాశాలున్నాయి.

### సవాల్ వంటిదే..

ఇక ఆతిథ్య బెంగళూరుకు ఈ మ్యాచ్ సవాల్ వంటిదేనని చెప్పాలి. ఈ సీజన్‌లో బెంగళూరు ఆశించిన స్థాయిలో రాణించలేక పోతోంది. ఐదు మ్యాచుల్లో ఓడడంతో జట్టు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. ఇలాంటి స్థితిలో సన్‌రైజర్స్ వంటి బలమైన జట్టును ఓడించాలంటే సర్వం ఒడ్డి పోరాడక తప్పదు. అయితే కీలక ఆటగాళ్లు విఫలమవుతుండడం బెంగళూరుకు ప్రతికూలంగా మారింది. విరాట్ కోహ్లి, దినేశ్ కార్తీక్‌లు మాత్రమే నిలకడైన ఆటను కనబరుస్తున్నారు. మిగతా బ్యాటర్లు పూర్తిగా నిరాశ పరుస్తున్నారు. కెప్టెన్ డుప్లెసిస్ కూడా తన స్థాయికి తగ్గ ఆటను కనబరచడంలో విఫలమవుతున్నాడు. ముంబైతో జరిగిన కిందటి మ్యాచ్‌లో మాత్రమే డుప్లెసిస్ కాస్త మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. స్టార్ ఆటగాడు మ్యాక్స్‌వెల్ అత్యంత చెత్త ఆటతో నిరాశ పరుస్తున్నాడు. అతని వైఫల్య జట్టుకు ప్రతికూలంగా మారింది. బ్యాట్‌తో, బంతితో జట్టును ఆదుకోవడంలో మ్యాక్స్‌వెల్ వైఫల్యం చవిచూస్తున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను తన ఆటను మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉంది. రజత్ పటిదార్, విల్ జాక్స్, మహిపాల్ లొమ్రుర్ తదితరులు పెద్దగా ప్రభావం చూపలేక పోతున్నారు. బౌలింగ్‌లోనూ బెంగళూరుకు ఇబ్బందులు తప్పడం లేదు. ముంబైతో జరిగిన కిందటి మ్యాచ్‌లో బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. 197 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని ముంబై 15.3 ఓవర్లలోనే ఛేదించింది. దీన్ని బట్టి బెంగళూరు బౌలర్ల వైఫల్యం ఎలా ఉందో ఊహించుకోవచ్చు. సిరాజ్, ఆకాశ్‌దీప్, మ్యాక్స్‌వెల్, టోప్లే, విజయ్‌కుమార్ వైశాఖ్, విల్ జాక్స్ తదితరులు పూర్తిగా విఫలమవుతున్నారు. రెండు విభాగాల్లోనూ బలహీనంగా మారడంతో బెంగళూరుకు వరుస ఓటములు తప్పడం లేదు. ఇలాంటి స్థితిలో హైదరాబాద్‌తో పోరు జట్టుకు సవాల్‌గా మారింది.

### విజయమే లక్ష్యంగా..

మరోవైపు సన్‌రైజర్స్ ఈ మ్యాచ్‌కు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. ఈ సీజన్‌లో హైదరాబాద్ కాస్త మెరుగైన ప్రదర్శన చేస్తుందనే చెప్పాలి. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, మార్‌క్రమ్, నితీష్ రెడ్డి, రాహుల్ త్రిపాఠి, సమద్, షాబాజ్ అహ్మద్ తదితరులతో హైదరాబాద్ బ్యాటింగ్ బలంగా ఉంది. అభిషేక్, మార్‌క్రమ్, హెడ్, క్లాసెన్‌లు నిలకడైన బ్యాటింగ్‌తో జట్టును ఆదుకుంటున్నారు. ఈ మ్యాచ్‌లో కూడా వీరిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది.

## రాజ్యాంగాన్ని రక్షించడమే మహనీయులకు సరైన నివాళి

### ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్





ఖిలా వరంగల్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



గోపనపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



వర్ధన్నపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ సమ సమాజ నిర్మాణానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి అంబేద్కర్ సిద్ధాంతాలు ఉపయోగపడ్డాయని అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం, మతసామరస్యం కలిగి ఉందన్నారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి అనేక కుట్రలు జరుగుతున్నాయని, 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టందుకు నేటి పాలకులు ప్రయత్నిస్తున్న విధానాలను తిప్పికొట్టాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న సామాజిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు ఉద్యమించాల్సిన అవసరముందన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇల్లంద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు హాజరై, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట పి.ఎ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, యువజన సంఘం అధ్యక్షుడు తాండ్ర రాజేందర్, సభ్యులు పొన్నాల నాగరాజు, మంద శ్రీకాంత్, మచ్చ రాజు, మాజీ అధ్యక్షుడు జోగుల రాజు, మంద కుమారస్వామి, జోగుల కుమారస్వామి, తాండ్ర ప్రభాకర్, దుప్పెల్లి అశోక్, అందే కృష్ణమూర్తి, సాతుపెల్లి సుధీర్, ప్రశాంత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ప్రమాదకరంగా మారుతున్న

# మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం




### కె.యు.రిటైర్డ్ ఆచార్యులు సి.హెచ్. దినేష్ కుమార్, ఎస్.డి.ఎల్.సి.ఇ. డైరెక్టర్ ఆచార్య వి.రామచంద్రం పిలుపు

### పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా కె.యు.లో మార్నింగ్ వాక్ నివాళి కార్యక్రమం

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

మోడీ పాలనలో దేశానికి ప్రమాదకరంగా మారుతున్న మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించి, కులం, మతం, దోపిడీ, పీడన, అణిచివేత లేని సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ఆచార్యులు సి.హెచ్. దినేష్ కుమార్, ఎస్.డి.ఎల్.సి.ఇ. డైరెక్టర్ ఆచార్య వి.రామచంద్రంలు పిలుపునిచ్చారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా కె.యు.మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు మార్నింగ్ వాక్ నిర్వహించి, అనంతరం జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని కేయూ రిటైర్డ్ ఆచార్యులు సి.హెచ్. దినేష్ కుమార్, ఎస్.డి.ఎల్.సి.ఇ. డైరెక్టర్ ఆచార్య వి.రామచంద్రంలు పి.డి.ఎస్.యు.బిగిపిడికిలి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ప్రగతిశీల, విప్లవ, విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ జార్జిరెడ్డి అని, 52 ఏళ్ల క్రితం తన మరణంతో నూతన చరిత్రను సృష్టించుకున్న పోరాట యోధుడని తెలిపారు. సమసమాజ స్థాపన, శాస్త్రీయ విద్యాసాధన కోసం నేడు జరుగుతున్న పోరాటాల్లో నిత్య స్ఫూర్తి ప్రదాతగా వెలుగొందుతున్నాడని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం దేశంలోని విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరించే కుట్రలో భాగంగానే విద్యా నిపుణులను, మేధావులను సంప్రదించకుండ, చర్చించకుండా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని అన్నారు. పాఠ్యపుస్తకాల్లో డార్విన్ పరిణామ సిద్ధాంతంతో పాటు సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య అంశాలను తొలగిస్తూ విద్యార్థుల మెదళ్లను అశాస్త్రీయ భావాలతో నింపుతున్నారని, ఇది భవిష్యత్తులో భారత ప్రజల ఐక్యతకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వలన దేశంలోని విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని అన్నారు. నేటి విద్యార్థులు దేశంలో జరుగుతున్న పరిణామాలను, సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో వస్తున్న మార్పులను గుడ్డిగా విశ్వసించకుండా శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య లక్షణాలు కలిగిన శాస్త్రీయ విద్యా విధానాన్ని సాధించుకోవడానికి జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులైన వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కదారి భోగేశ్వర్, రాష్ట్ర నాయకులు అజయ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి బండి కోటేశ్వరరావు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నున్నా అప్పారావు, కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ ఎన్. వెంకటరమణ, పి.డి.ఎస్.యు. ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, పి.డి.ఎస్.యు. ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, పి.డి.ఎస్.యు. ఉమ్మడి జిల్లాప్రధాన కార్యదర్శి భాషబోయిన వేణు రాజ్, నగర కార్యదర్శి రంజిత్, శివ, రవి, ప్రవీణ్, కేయూ నాయకులు అభిరామ్ రమేష్, కాశినాథ్, మహేష్, గణేష్, అనూష, నవీన్, రాము, వంశీ, టింపు ముషారఫ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ ఫైటింగ్ లో సిబ్బంది ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్నారు

### రూ.14 కోట్లకు పైగా ఆస్తిని, 103 మంది ప్రాణాలను కాపాడారు

### అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ జి. మురళి మనోహర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్





అగ్ని ప్రమాదాలు సంభవించిన సందర్భాలలో తమ అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఫైటింగ్ లో ప్రాణాలకు తెగించి కర్తవ్య బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని నిజామాబాద్ జిల్లా ఫైర్ ఆఫీసర్ జి. మురళి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సిన అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం సుమారు 268 అగ్ని ప్రమాదాలు సంభవించాయని తెలుపుతూ అందులో ఆరు తీవ్ర స్థాయిలో ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో ఫైర్ సిబ్బంది అత్యవసర సేవలను అందిస్తూ పరిస్థితులకు అనుగుణంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడడంలో నిమగ్నమై బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల 80 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లగా ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలను నివారించడంతో పాటు సుమారు 14 కోట్లకు పైగా ఆస్తి నష్టపోకుండా కాపాడగలిగారని వెల్లడించారు. అంతేకాకుండా అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్న సుమారు 103 మంది ప్రాణాలను సైతం కాపాడినట్టు ఆయన వివరించారు. అయితే అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్నారన్నారు. విధి నిర్వహణలో తమ సిబ్బంది గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ వారోత్సవాల ప్రణాళికలో భాగంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, షాపింగ్ మాల్స్, పబ్లిక్ ఏరియా, అపార్ట్మెంట్ తదితర ప్రాంతాలలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళికను ఆయన చెప్పారు. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచుకోవడంతోపాటు అగ్ని ప్రమాదాలు సంభవించిన సందర్భాలలో ఆస్తులు, ప్రాణ నష్ట నివారణలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. అంతేకాకుండా విద్యార్థుల్లో అగ్నిమాపక శాఖ పనితీరు, విధి విధానాలకు సంబంధించి వారిలో సైతం అవగాహన కల్పిస్తూ వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా 1944 సంవత్సరంలో ముంబైలో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది ఆత్మకు శాంతి చేకూరాలని వారికి నివాళులర్పించారు. అంతకుముందు ఫైర్ జెండాను ఆవిష్కరించారు. ఫైర్ సిబ్బంది ఆయనకు లాంఛనంగా గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా ఫైర్ సిబ్బంది పనిముట్ల పనితీరు, వాటిని వినియోగించాల్సిన విధానాలతో పాటు కొత్త ఆలోచనలతో నివారణ చర్యలు మార్గాలను వెలికి తీయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ అగ్నిమాపక అధికారి వి. భాను ప్రతాప్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 15-04-2024



## బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఘననివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా శంకర్ పల్లి మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న ఎస్‌టీయుటీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ పుట్టపాక ప్రవీణ్ కుమార్, జిల్లా అసోసియేటెడ్ ఎండి. తాహేర్ అలీ,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలని వారు మాట్లాడారు, రోజు మన దేశంలో ఇంత స్వేచ్ఛగా జీవించడానికి కారకులైన అంబేద్కర్‌కి మా ఘన నివాళులన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు న్యాయం చేసిన ఘనులు అంబేద్కర్ అని కొనియాడారు. శంకర్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేష్, శృనివాసరెడ్డి, రామ కృష్ణ, హరి, మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం అధ్యక్షులు వెంకటేశ్వ రరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్‌లో అంబేద్కర్‌కు ఘన నివాళి





టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్ పల్లి మున్సిపల్ లో అంబేద్కర్ 133వ సం" జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ అంటే ఒక ఎస్సీ వర్గానికి సంబంధించి వారు కాకుండా అన్ని కులాలకు అన్ని వర్గాలకు రాజ్యాంగపు హక్కులను కల్పించారన్నారు. ఈ తరుణంలో మాట్లాడుతూ నేడు సమాజం లో ఉన్న బడుగు, బలహీన, మహిళా వర్గాల సమానత్వం ఈ మాత్రమైనా సాధించగలిగాము అంటే అది కేవలం బాబా సాహెబ్ కృషి , పట్టుదల వల్లే సాధ్యం అయిందని తెలిపారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ లతో నే ఈ నాడు దళిత, గిరిజన, బిడ్డలు జాబులు గాని పదవులు గాని ఉన్నత స్థాయి నుంచి, అత్యున్నత పార్లమెంట్ స్థాయి వరకు అధికారం లో వాటాను పొందగలిగారని తెలిపారు. మనుస్మృతి కుల సంకెళ్ళ ను తెంచి వేసి భారత దేశ ప్రజలంతా, కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా అందరికీ సమ్మన్నత్వ హక్కులు, అవకాశాలు కల్పించిన గొప్ప మానవతా వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.నేడు భారత దేశంలో ఉన్న అందరికీ ఓటు హక్కు, స్వేచ్ఛాయుత భావప్రకటన వంటి ఎన్నో విలువైన హక్కులను భారత ప్రజానికానీకి అందించిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ గారి విషయం ఈ దేశ ప్రజలు ఎప్పటికీ మార్చిపోలేరని,అంబేద్కర్ జయంతులు, వర్ధంతులను మొక్కుబడిగా చేయకుండా, ఆయన మనకు నేర్పించిన అత్యంత విలువలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యం గా నేటి యువత ను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్ని అవాంతరాలు అవమానాలు ఎదురైనా ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని సంపాదించి తిరిగి ఆ జ్ఞాన ఫలాలను సమాజ శ్రేయస్సు కోసం చిత్త శుద్ధి తో వినియోగించాలని కోరారు.

## ముంబైపై చెన్నై ఘన విజయం





ముంబై: ఐపిఎల్‌లో భాగంగా ఆదివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఇది నాలుగో విజయం కావడం విశేషం. ఇక వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచి జోరుమీద కనిపించిన ముంబైకి ఈసారి ఓటమి తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ముంబై నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఓపెనర్ రోహిత్ శర్మ అజేయ శతకం సాధించినా ఫలితం లేకుండా పోయింది. క్లిష్టమైన లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ముంబైకి ఓపెనర్లు రోహిత్, ఇషాన్ కిషన్‌లు శుభారంభం అందించారు. ధాటిగా ఆడిన ఇషాన్ 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో 23 పరుగులు సాధించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన సూర్యకుమార్ (0) ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. అయితే తిలక్‌వర్మ (31)తో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. అయితే మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ముంబైకి ఓటమి తప్పలేదు. ఒంటరి పోరాటం చేసిన రోహిత్ 63 బంతుల్లోనే 5 సిక్సర్లు, 11 ఫోర్లతో 105 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇదే క్రమంలో టి20 కెరీర్‌లో 500 సిక్సర్లు కొట్టి నయా చరిత్ర సృష్టించాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నైను రుతురాజ్ (69), శివమ్ దూబె 66 (నాటౌట్) ఆదుకున్నారు.

# అమ్మో... భువనగిరి

# సాంఘిక సంక్షేమ గురుకుల హా... స్టల్

- వసతి గృహం మౌలిక వసతులు లేక కొట్టుమిట్టాడుతున్న విద్యార్థులు
- 52 మంది అధ్యాపకులు.. 640 హరిజన గిరిజన విద్యార్థులు.. అధ్యాపకులకు 22 క్వార్టర్లు..
- అయినా అందరు విడుతలవారీగా హైదరాబాద్ కు అప్ అండ్ డౌన్ లు
- అధ్వాహ్నస్థితిలో అస్తవ్యస్తంగా స్నానాలు గదులు.. శిథిలా వ్యవస్థలో మరుగుదొడ్లు
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు స్నానాల గదులు హుష్ కాకి
- బహిర్గ భూమికి బయటికి వెళ్తున్న మెజార్టీ విద్యార్థులు
- డెంగ్యూ దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిన హాస్టల్ పరిసరాలు..
- ఊడిపడుతున్న డార్మెంటరీ పైపెచ్చులు.. భయాందోళనలలో విద్యార్థులు
- ప్రిన్సిపాల్ చేతివాటం..పక్కాగా అమలు కాని ప్రభుత్వ మెనూ..
- ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థలకు గురవుతున్నా ఎలక్షన్ కోడ్ పేరుతో కన్నెత్తి చూడని జిల్లా యంత్రాంగం..
- సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ దళిత గిరిజన హక్కుల పరిరక్షణ కమిటీ డిమాండ్





నీళ్ల చారు..







ఓపెన్ బాత్రూమ్



ముక్కి పురుగుల బియ్యం సంచులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రత్యేక కథనం

మేడిపండు చూడు మేలిమై ఉండును.. పొట్ట విప్పి చూడు పురుగులుండును అన్న చందాన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొట్టుమిట్టాడుతుంది.1985-86లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య వందల సంఖ్యలో గణనీయంగా పెరుగుతున్న ఆ సంఖ్యకు తగ్గట్టు మౌలిక సదుపాయాల కల్పనలో పాలకులు అధికారుల నిర్లక్ష్య ధోరణితో విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది. కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లోని హరిజన, గిరిజన విద్యార్థులతో పాటు 10 శాతం బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నితిన్ అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ ఉన్నత పాఠశాలతో పాటు జూనియర్ కాలేజ్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోక నొప్పులు తీస్తుంది. రాష్ట్ర జిల్లా స్థాయిలో కలిగి ఉన్న సాంఘిక సంక్షేమ అధికారులు గురుకులాలలో విద్య అభ్యసిస్తున్న హరిజన గిరిజన విద్యార్థుల సంక్షేమ పట్టనట్లు వ్యవహరించడంతో గురుకులాలలో విద్యార్థులతో పాటు బోధన సిబ్బంది ఉండేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలతో బోధన సిబ్బంది క్వార్టర్లను నిర్మించినప్పటికీ అధ్యాపకులు విడుతలవారీగా హైదరాబాద్ కు అండ్ డౌన్ చేస్తూ విహారయాత్రలా భువనగిరి గురుకుల పాఠశాలకు వచ్చి పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది అలసత్వం కారణంగా మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన నీళ్లు ట్యాంకులు పాకురు పట్టి అపరిశుభ్రంగా మారాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపడు స్నానాల గదులు, మరుగుదొడ్ల శిథిలావస్థకు చేరుకోవడంతో కంపు దుర్వాసనతో దుర్భరంగా మారాయి. విద్యార్థులపై ప్రిన్సిపాల్ కు, బోధన సిబ్బంది అజమాయిషీ లేకపోవడంతో విద్యార్థులు నీడ డబ్బాలతో కాంపౌండ్ వాల్ దూకి బహిర్గ భూమికి బయటకు వెళ్ళటం సూపర్ లకు ఆశ్చర్యాన్ని కలుపుతుంది. మరుగుదొడ్ల పరిసర ప్రాంతాలన్నీ నీరు నిల్వ ఉండడంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగాలపల్లి రవికుమార్, దళిత సంఘాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు బర్రె జాంగిర్ ఆరోపిస్తున్నారు. అంతేగాక చెట్ల కిందనే దుర్భర అపరిశుభ్ర ఓపెన్ స్థలంలో నీటి పైపులు తో ఏర్పాటుచేసిన స్థలంలోనే విద్యార్థులు స్నానాలు చేయటం నేటి ఆధునిక యుగంలో ఆదిమనివాసుల్లా జీవించాల్సిన పరిస్థితులు విద్యార్థులకు దాపురించాయని దళిత సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. అంతేగాక పాఠశాల జూనియర్ కళాశాల ప్రాంగణం అంతా చెట్లు చెదారంతో నిండిపోవడంతో విద్యార్థులకు విష కీటకాల భయం వెంటాడుతుంది. గురుకులాలలో విద్య అభ్యసిస్తున్న హరిజన గిరిజన విద్యార్థులకు ఏ రోజు ఏం వడ్డించాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మెనూ ను రూపొందించింది. అదేవిధంగా ప్రతి విద్యార్థికి నెల నెల కాస్పెటిక్ ఛార్జీలు కింద డబ్బులు అందించాల్సి ఉంటుంది.కానీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఇతర సంబంధిత సిబ్బంది సమర్థవంతంగా అమలు చేయడం లేదన్న ఆరోపణలు కోక కొల్లాలు. ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, ప్రతి ఆదివారం చికెన్, వారంలో మూడు నాలుగు సార్లు కోడిగుడ్లు ప్రతి విద్యార్థికి అందించాల్సి ఉంటుంది. ఈ మేరకు విద్యార్థులకు సరిపడు మెనూ ఎవరు, ఏ కాంట్రాక్టర్ ఏ మేరకు సరఫరా చేస్తున్నారో వాటి లెక్కలను ఎవరు మెయింటైన్ చేస్తున్నారో, ఏ ఏ అధికారులు ఎంతెంత నొక్కుతున్నారు ఇతరులకు తెలియ నీయకుండా కొంతమంది విద్యార్థులను తొత్తులుగా మార్చుకొని నొక్కేస్తున్న సొమ్మును ఆడిట్ ద్వారా లెక్క తెలిస్తే గురుకుల పాఠశాల అధికారులు, కాంట్రాక్టర్ల బాగోతాలు వెలుగు చూస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, దళిత సంఘాల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు బర్రె జాంగిర్ డిమాండ్ చేస్తున్నారు. శనివారం సాయంత్రం కూడా వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురైన పలు విద్యార్థులను ఏరియా హాస్పిటల్ పంపడం విశేషం. అంతేగాక హాస్టల్ వెల్డింగ్ లోని ఒక డార్మెంటులో లైట్లు తీసేసి అస్వస్థకు గురైన పిల్లలను పడుకోబెట్టి వాస్తవాలను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ దాస్తున్నారని హాస్టల్‌కు తరలివచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గురుకుల పాఠశాల ఆవరణంలో ఏ ఎన్ ఎం తో మెడికల్ క్యాంపు నిర్వహించడం చూపులకు ఆశ్చర్యాన్ని కోల్పోతుంది. గురుకుల పాఠశాల స్టోర్ రూమ్ లో మొక్కిన బియ్యం ఉన్నాఈ, హాస్టల్లో ఉన్న పిల్లలకు ఒక భగోనాలో నీళ్ల చారు, మరో భగోనాలో పెరుగు ఉండటం మీడియా గమనించింది. కాంట్రాక్టులు తెచ్చే కూరగాయలు సామాన్లు హాస్టల్ లేకపోవడం గమనార్హం. భువనగిరి ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం సాయంత్రం మరో మరో భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు, పాఠశాల ఆవరణంలోని వంటగదలను,దార్మెంటరీ హాల్ లను నిశితంగా పరిశీలించారు. ఎక్కడ వందలాది పిల్లలకు అందించాల్సిన సామాగ్రి కనిపించకపోవడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్న అసౌకర్యాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, సంక్షేమ హాస్టల్లో చోటుచేసుకుంటున్న ప్రతి విషయంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కొమ్ము అనిల్ కుమార్ రెడ్డి కోరినట్లు తెలిపారు. గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న పరిస్థితులపై సోషల్ వెల్ఫేర్ విజిలెన్స్ అధికారులు మొహమ్మద్ హుస్సేన్ తదితరు సందర్శించి ప్రిన్సిపాల్ తో గురుకుల పాఠశాల రికార్డులను పరిశీలిస్తున్నారు. పిల్లలు ఏ కారనాలతో ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు, గురుకుల పాఠశాల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని సోషల్ వెల్ఫేర్ శాఖ విజిలెన్స్ అధికారులు టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు. అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ శాఖ రీజినల్ ఆర్డినేటర్ కూడా సమగ్రంగా విచారణ చేపట్టారు. సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ఒక కమిటీని ఏర్పాటు చేసి భువనగిరి గురుకుల సంక్షేమ పాఠశాలలో గత దశాబ్ద కాలంగా చోటు చేసుకుంటున్న వివరాలపై సమగ్ర విచారణ జరిపితే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవని, బోధన సిబ్బంది స్థానికగా ఉంటూ హరిజన గిరిజన విద్యార్థుల విద్య వ్యాప్తి కోసం కృషిచేస్తారని వారు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే హరిజన గిరిజన దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమం చేపట్టామని ఆ సంఘం అధ్యక్షులు బర్రె జాంగిర్ హెచ్చరిస్తున్నారు.

## బిఆర్ఎస్, బిజెపి మిలాఖత్

### పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై రాష్ట్ర నేతలకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ దిశానిర్దేశం

### రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌తో ప్రత్యేక భేటీ మూడు పెండింగ్ స్థానాల అభ్యర్థుల ఎంపికపై అభిప్రాయ సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో లోక్‌సభ ఎ న్నికల్లో బిఆర్ఎస్, బిజెపి లోపాయికారి ఒప్పందం కు దుర్చుకొని రెండు పార్టీలు అభ్యర్థులను నిర్ణయించాయ ని,ఈ రెండు పార్టీల ఎత్తుగడలకు ధీటైన వ్యూహంతో ముందుకు వెళ్లాలని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వే ణుగోపాల్ సూచించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్ల సాధనే లక్ష్యంగా 'మిషన్-15' పేరిట ప్ర చార క్షేత్రంలోకి దూసుకెళ్లాలని కాంగ్రెస్ నేతలకు ఆ యన పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకుల తో కెసి వేణుగోపాల్ ఆదివారం సాయంత్రం శంషా బాద్‌లోని నోవాటెల్ హెూటల్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భ ట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపి అభ్యర్థులు, ఎమ్మెల్యే లు, 17 లోక్‌సభ స్థానాల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు హా జరయ్యారు. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ని యోజవర్గాలపై ఫోకస్ పెట్టాలని సమావేశంలో నిర్ణ యం తీసుకున్నారు. పార్టీలోకి ఎవరూ వచ్చినా స్థానిక నేతలతో సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని సూ చించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో త్వరలో ఓ ముఖ్య నేత చేర బోతున్నట్లు ఈ సందర్భంగా ఆయన హింట్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచార వ్యూహాలపై సమావేశానికి హాజరైన నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. అదే సమ యంలో అభ్యర్థుల బలాబలాలు, ఆయా నియోజకవర్గా ల్లో ప్రచారంలో ముందుకు ఎలా వెళ్లాలన్న దానిపై అభ్యర్థులతో కెసి వేణుగోపాల్ చర్చించినట్టుగా తెలిసింది. దీంతోపాటు కొన్ని నియోజకవర్గాల్లో ఇంకా ప్రచారం ప్రారంభించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా సమాచారం. ఎన్నికల ప్రచారాన్ని త్వరగా ప్రారంభించాలని సూ చించినట్టుగా తెలిసింది. ప్రచారాన్ని ఎందుకు ప్రారంభించలేదు, ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎందుకు వెనుకబడ్డారని కెసి వేణుగోపాల్ అభ్యర్థులను ప్రశ్నించినట్టుగా తెలిసింది. ఎప్పటికప్పుడు అభ్యర్థుల ప్రచారానికి సంబంధించిన నివేదికను తెప్పించుకుంటామని ప్రతి ఒక్కరూ గెలుపుకోసం కృషి చేయాలని కెసి సూచించినట్టుగా సమాచారం. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు 10 ఏళ్లలో ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజలకు అర్థమయ్యే లా వివరించాలని అభ్యర్థులతో కెసి వేణుగోపాల్ పేర్కొన్నట్టుగా సమాచారం.

### కష్టపడి మెజార్టీని పెంచుకోవాలి

కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు ఇచ్చిన నివేదిక ఆధారంగా అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అంశాల గురించి కెసి వివరించినట్టుగా తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వేణుగోపాల్ స్థానిక నేతలకు దిశానిర్దేశం చేసినట్టుగా కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రస్తు తం ప్రకటించిన 14 నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిబంధకాలు ఏమిటీ? వాటిని ఎలా అధిగమించాలన్న అంశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్టుగా తెలిసింది. దీంతోపాటు పలు నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభలకు ఏఐసిసి అగ్రనేతలు వస్తారని దానికి సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణకు సంబంధించి చేపట్టాల్సిన అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చించినట్టుగా సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ వస్తుందన్న అంచనాతో అభ్యర్థులు ఉండవద్దని ఈసారి కూడా కష్టపడి మెజార్టీని పెంచుకోవడానికి అభ్యర్థులు కృషి చేయాలని, దీనికోసం అభ్యర్థులు ఉదయం నుంచి రాత్రి వరకు అలుపెరగకుండా ప్రతి ఇంటికి తిరగాలని అభ్యర్థులకు కెసి వేణుగోపాల్ సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066